నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సోమవారం
24 జూన్
2024
పేజీలు 8

# అమరావతి
గుంటూరు - పల్నాడు
కృష్ణా - ఎన్టీఆర్


## మద్దతుధర పెంపు
# కంటి తుడుపే..

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఖరీఫ్ పంటల మద్దతు ధరపై ఉమ్మడి గుంటూరు జిల్లాలో రైతులు పెదవి విరిచారు. వివిధ రకాల పంటల సాగుకు అవుతున్న ఖర్చులు, వస్తున్న దిగుబడి, ఆదాయాన్ని సరిపోల్చుకుంటే మద్దతు ధర తక్కువగా ఉందనీ. రైతులు వాపోతున్నారు.. గతంలో పెంచిన ధరలతో పోలిస్తే ఈసారి సాగు ఖర్చులు విపరీతంగా పెరిగినా సాధారణం గానే మద్దతు ధరలు పెంచారని కౌలు రైతు సంఘాలు పేర్కొంటున్నాయి. ఖర్చులు, పంట దిగుబడి, ధరలను పరిగణలోకి తీసుకొని మద్దతు ధర ప్రకటించాలని ఎప్పటినుంచో రైతులు కోరుతున్నా కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం లేదనే విమర్శలు వస్తున్నాయి...

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



- గిట్టుబాటు కాదంటున్న రైతులు
- పెరుగుతున్న సాగు ఖర్చు తగ్గుతున్న రాబడి
- సాగు ఖర్చులను పరిగణలోకి తీసుకోవాలి

ఖరీఫ్ పంటల సాగుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరలను ప్రకిటించింది. గతంలో పెంచిన ధరలతో పోలిస్తే ఈసారి సాగు ఖర్చులు విపరీతంగా పెరిగాయి. ఈ ధర నామ మాత్రమే నని రైతాంగం విమర్శిస్తోంది. సాధారణం గానే మద్దతు ధరలు పెంచారని కౌలు రైతు సంఘాలు విమర్శిస్తున్నాయి. వ్యవసాయ రంగంలో నానాటికి పెరుగుతున్న పెట్టుబడిది, వస్తున్న దిగుబడి, ఆదాయాన్ని కేంద్ర ధరల నిర్ణయక సంఘం పరిగణలోకి తీసుకోలేదని రైతులు విమర్శిస్తున్నారు. గత రెండేళ్ల నుంచి పరిశీలిస్తే పంటల సాగులో కస్తూరి విపరీతంగా పెరుగుతున్నాయి. పలుచోట్ల నకిలీ విత్తనాలు, కల్తీ పురుగు మందులు పంటలకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయి. వివిధ పంటల సాగుకు సంబంధించి సాగు ఖర్చులు రెట్టింపైనా దిగుబడులు అంతంత మాత్రంగానే ఉంటున్నాయి., సార్వా, దాళ్వాలో దిగుబడులను బట్టి పరిశీలిస్తే రైతులు ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తోందని కౌలు రైతులు వాపోతున్నారు. సార్వా, దాళ్వాలో సాగు ఖర్చులు పంతను బట్టి ఎకరానికి రూ.40 వేలు నుండి రూ.75 వేలు ఖర్చు అవుతున్నా యని రైతాంగం చెబుతోంది., దిగుబడులు ఎలా వచ్చినా కౌలుతో కలిపితే ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలతో సరిచేసి చూస్తే సాగు ఖర్చులు రాని పరిస్థితి కనిపిస్తోందని రైతు సంఘాలు పేర్కొంటున్నాయి. కేంద్ర ప్రభుత్వ ధరల నిర్ణయాత్మక కమిటీ (కమిషన్ ఫర్ అగ్రికల్చర్ కాస్ట్ అండ్ ప్రైసెస్) ఖరీఫ్ పంటల మద్దతు ధరలను నిర్ణయించి కేంద్ర ప్రభుత్వానికి పంపించగా, ఖరీఫ్ పంటలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరలను నిర్ణయించింది. ఈ మద్దతు ధరలలో వరికి సంబంధించి క్వింటాల్‌కు రూ. 117, మొక్కజొన్నకు క్వింటాల్‌కు రూ. 135, కంది పంటకు క్వింటాలుకు రూ.550, నువ్వులు క్వింటాల్‌కు రూ. 632 వరకు మద్దతు ధరలను పెంచారు. వరి, మొక్క జొన్నతో పోలిస్తే అపరాల ధరలు కొంచెం ఎక్కువగా కనిపించినా సాగు ఖర్చులతో పోలిస్తే అవి సాధారణ మేనని రైతులు చెబుతున్నారు. సాగు ఖర్చులు ఆధారంగా మద్దతు ధరలు పెంచుతున్నామని చెబుతున్నా వాస్తవ పరిస్థితులతో పోలిస్తే మద్దతు ధరలు గిట్టుబాటు కావడం లేదనే విమర్శలు సర్వత్రా వినవస్తున్నాయి.

మిగతా 3వ పేజీలో

## తాగు, డ్రైయినేజీ పనులు
# సత్వరమే పూర్తి చేయాలి

- అభివృద్ధి పనులపై సమీక్షించిన మంత్రి పెమ్మసాని
- గుంటూరు నగరంలో ప్రధాన సమస్యల పరిష్కారం





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

గుంటూరు నగరంలో అర్ధాంతరంగా నిలిచిపోయిన త్రాగునీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మిగులు పనులను అధికారుల సమన్వయంతో త్వరలోనే పూర్తి చేస్తామని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. ఆదివారం కలక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో అభివృద్ధి పనుల పురోగతిపై కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి, ప్రత్తిపాడు శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు, గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు మహమ్మద్ నజీర్ అహ్మద్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యురాలు గళ్ళ మాధవీ తో కలసి జియంసి ఇంజనీరింగ్, పబ్లిక్ హెల్త్ అధికారులు, టిడ్కో అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ మీడియా వారితో మాట్లాడుతూ గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్రధానమైన సమస్యలు ఉన్నాయని, అందులో ముఖ్యంగా త్రాగునీరు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలు ప్రధానమైనవన్నారు. వీటన్నింటికి కేంద్ర ప్రభుత్వ నిధులు , వరల్డ్ బ్యాంక్ నిధులు అందజేయడం జరిగిందని, కాని గత ప్రభుత్వం నిధులను దారి మళ్ళించిందని తెలిపారు. నిధుల మళ్లింపు వలన, నిధులు లేకపోవడం వలన కాంట్రాక్టర్లకు

మిగతా 3వ పేజీలో

# రాజధానికి రూ.25 లక్షల విరాళం ఇచ్చిన వైద్య విద్యార్థిని అంబుల వైష్ణవి

- పొలం అమ్మి రాజధానికి విరాళం ఇచ్చిన వైష్ణవి స్ఫూర్తిని అభినందించిన సీఎం చంద్రబాబు
- రాజధాని అమరావతికి బ్రాండ్ అంబాసిడర్ గా వైష్ణవిని నియమించిన సిఎం చంద్రబాబు
- పోలవరం కోసం మరో రూ.1 లక్ష విరాళం ఇచ్చిన వైష్ణవిని ప్రశంసించిన ముఖ్యమంత్రి
- తండ్రితో కలిసి రెండు చెక్కులు ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందజేత



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో లి ఆంధ్ర ప్రదేశ్ రాజధాని అమరావతి, రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి వైష్ణవి అనే వైద్య విద్యార్థిని విరాళం అందించారు. ఏలూరు జిల్లా, ముదినేపల్లికి చెందిన అంబుల వైష్ణవి శనివారం ఉండవల్లి నివాసంలో సీఎం చంద్రబాబు నాయుడుని శనివారం కలిసి విరాళం అందించారు. అమరావతి నిర్మాణానికి రూ. 25 లక్షలు, పోలవరం ప్రాజెక్టుకు రూ. 1 లక్ష చొప్పున విరాళం ఇస్తూ సీఎం చంద్రబాబుకు చెక్కు అందించారు. తమకున్న మూడు ఎకరాల భూమిలో ఎకరా అమ్మగా వచ్చిన రూ. 25 లక్షలను రాజధానికి, తన బంగారు గాజులు అమ్మగా వచ్చిన రూ. 1 లక్షను పోలవరానికి విరాళంగా అందించినట్లు వైష్ణవి తెలిపారు. రాజధానిని నిర్మిద్దాం, రాష్ట్రాన్ని అభివృద్ధి చేద్దాం అనే ఆలోచనతో పనిచేస్తున్న ప్రభుత్వానికి తనవంతుగా ఈ విరాళం ఇచ్చినట్లు ఆమె తెలిపారు. రాజధాని నిర్మాణం కోసం వైష్ణవి పొలం అమ్మి మరీ విరాళం ఇవ్వడం గొప్ప విషయం అని చంద్రబాబు అన్నారు. ప్రస్తుతం విద్యార్థిగానే ఉన్న వైష్ణవి....తండ్రి సహకారంతో రాజధాని కోసం, పోలవరం కోసం విరాళం ఇవ్వడం ఎంతో గొప్ప విషయం అన్నారు. నేటి యువతకు వైష్ణవి ఒక స్ఫూర్తిగా నిలుస్తుందని చంద్రబాబు అభిప్రాయ పడ్డారు. ఇలాంటి యువత కలలు తమ ప్రభుత్వం నిజం చేస్తుందని చంద్రబాబు అన్నారు. ఎటువంటి లాభాపేక్షలేకుండా ఇంత చిన్న వయసులో ఇంత గొప్ప మనసు చాటిని వైష్ణవిని సీఎం శాలువా కప్పి సత్కరించారు. స్ఫూర్తి దాయకంగా నిలిచిన వైష్ణవిని సీఎం అమరావతి కి బ్రాండ్ అంబాసిడర్ గా నియమిస్తున్నట్లు ప్రకటించారు. వైష్ణవి విజయవాడలోని ఓ మెడికల్ కాలేజ్ లో ప్రస్తుతం ఎంబిబిఎస్ సెకండ్ ఇయర్ చదువుతున్నారు. ఈ సందర్భంగా వైష్ణవితో పాటు, ఆమె తండ్రి అంబుల మనోజ్ ను సిఎం చంద్రబాబు అభినందించారు.

## అలరించిన సినీసౌరభాలు



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్

స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణం అన్నమయ్య కళావేదికపై ఆదివారం మహతీ స్వరసుధ 24వ వార్షిక పంచమ సినీసౌరభాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. తొలుత ఆలయ కమిటి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య, శ్రీమతి ఆతుకూరు వెంకట లక్ష్మి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ అధ్యక్షులు ఆతుకూరి సుబ్బారు, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. గాయనీ గాయకులు పత్రి నిర్మల, సీహెచ్. రాజ్యలక్ష్మి, యం.డి. జరీనా, జి. సువర్ణవిద్య, యన్. లక్ష్మి, డాక్టర్ జె. ముకుందప్రియ, యం. కృష్ణ, కె. ప్రద్యుమ్నసత్యోద్భవి, డి.టి. సాయిబాబా, కె. వేణుగోపాలరావు, కె. రాజశేఖర్, వి. మధుబాబు, డాక్టర్ ఏ. వీరరాఘవ, బి. కృష్ణప్రసాద్ లు తమ గాత్ర ధారణలో అలనాటి మేటి చిత్రాలలోని మధురగీతాలను శ్రావంగా ఆలపించారు. కీబోర్డుపై పి. ప్రసాద్, తబలాపై యస్. వెంకట్, ప్యాడ్స్ పై పి. జ్యోజి వాయిద్య సహకారం అందించారు. బి. కృష్ణప్రసాద్ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యవహరించారు. కార్యక్రమాన్ని కె. మదన్‌మోహన్ పర్యవేక్షించారు.

## బ్రాహ్మణ ఉద్యోగ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం



గుంటూరు, మేజర్‌న్యూస్

గుంటూరు అరండల్ పేట లోని శ్రీ మాజేటి గురువయ్య హై స్కూల్ నందు బ్రాహ్మణ ఉద్యోగ ఉపాధ్యాయ లకు సంక్షేమ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సంవత్సరంలో జనవరి నుండి జూన్ నెల వరకు పదవి విరమణ చేసిన ఉద్యోగాలకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీ జూపూడి రంగరాజు విచ్చేసి రిటైర్డ్ ఉద్యోగులను దృశ్యాలు వతో, పూలదండలతో మరియు మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, ఎందరికో ఉజ్వల భవిష్యత్తు అందించిన సేవలు వెలకట్టలేని తెలిపారు. అంకిత భావం సేవ నేరతితో మీ వివిధ వృత్తుల ద్వారా సమాజానికి సేవ చేసిన మీరు ధన్యులని ఆశీర్వాదా లు అందించారు. ఈ కార్యక్రమానికి కేతగా ఏ.బి.ఆర్ సుజాత వ్యవహరించారు. సన్మాన గ్రహీతలు వివిధ రంగాల్లో సాధించిన ప్రగతిని వివరిస్తూ సన్మానం వాయిద్యాల నడుమ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి.యు ఎస్.ఎస్ అధ్యక్షులు జె. పార్థసారథి,ప్రధాన కార్యదర్శి పి.ఎన్ శివ నారాయణ రాజుపాలెం మండల విద్య అధికారులు బి.ఎం.శర్మ, నరసింహారావు, నాగరత్నం మరియు ఏ.వి.ఎం ప్రసాద్, హెచ్.ఎం లు నగేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల్లో 10వేల ఉద్యోగాలు

ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల్లో దాదాపు 10వేల (9,995 పోస్టులు) ఉద్యోగ నియామకాలకు సంబంధించిన ఐబీపీఎస్ కామన్ రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ ఫర్ రీజినల్ రూరల్ బ్యాంక్స్ నోటిఫికేషన్ విడుదలైంది. ఈ నోటిఫికేషన్ ద్వారా గ్రూప్ ఏ ఆఫీసర్లయిన సీనియర్ మేనేజర్, మేనేజర్ వంటి అధికారుల నియామకంతో పాటు గ్రూప్ బీలో మల్టీపర్పస్ ఆఫీస్ అసిస్టెంట్ ఉద్యోగాలను భర్తీ చేస్తారు.

**ముఖ్య సమాచారం :**

**ఖాళీలు భర్తీ కానున్న బ్యాంకులు:** ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్, కర్ణాటక గ్రామీణ బ్యాంక్

**అర్హత:** ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలి.

**వయసు:** ఆఫీసర్ స్కేల్-3 (సీనియర్ మేనేజర్) పోస్టులకు 21 నుంచి 40 ఏళ్లు. ఆఫీసర్ స్కేల్-2 (మేనేజర్) పోస్టులకు 21 నుంచి 32 ఏళ్లు. ఆఫీసర్ స్కేల్-1 (అసిస్టెంట్ మేనేజర్) పోస్టులకు 18 నుంచి 30 ఏళ్లు. ఆఫీస్ అసిస్టెంట్ (మల్టీపర్పస్) పోస్టులకు 18 నుంచి 28 సంవత్సరాల మధ్య ఉండాలి.

**ఎంపిక ప్రక్రియ:** పోస్టును అనుసరించి ప్రిలిమ్స్ (రాత పరీక్ష), మెయిన్స్ (రాత పరీక్ష,) ఇంటర్వ్యూ, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది.

**దరఖాస్తు ఫీజు :** స్కేల్ 1, స్కేల్ 2, స్కేల్ 3 ఆఫీసర్ ఉద్యోగాలకు, మల్టీ పర్పస్ అసిస్టెంట్ ఉద్యోగాలకు ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులైన అభ్యర్థులు రూ.175 చెల్లించాల్సి ఉంటుంది. మిగిలిన అభ్యర్థులు రూ.850 ఫీజు చెల్లించాలి.

**ముఖ్య తేదీలు :**

- దరఖాస్తుల ప్రారంభ తేదీ: జూన్ 7, 2024
- దరఖాస్తులకు చివరి తేదీ: జూన్ 27, 2024
- ప్రిలిమినరీ పరీక్ష : ఆగస్టు 3, 4, 10, 17,18
- మెయిన్ పరీక్ష తేదీ: 29.09.2024, 06.10.2024
- అభ్యర్థులు పూర్తి వివరాలకు https:// www. ibps.in% వెబ్‌సైట్ చూడొచ్చు.

### స్టేట్ బ్యాంక్‌లో 150 ఉద్యోగాలు

దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 150ఉద్యోగాల భర్తీకై నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా రెగ్యులర్ ప్రాతిపదికన 150 స్పెషలిస్ట్ క్యాడర్ ఆఫీసర్ ఖాళీల భర్తీ చేయనుంది. ఎలాంటి రాత పరీక్ష లేకుండా ఈ ఉద్యోగాలను భర్తీ చేస్తారు. పూర్తి వివరాలకు వెబ్‌సైట్ చూడండి.

**ముఖ్య సమాచారం :**

**పోస్టుల సంఖ్య**

ట్రేడ్ ఫైనాన్స్ ఆఫీసర్ మిడిల్ మేనేజ్‌మెంట్ గ్రేడ్-స్కేల్ II: 150 పోస్టులు

**అర్హతలు:** ఏదైనా విభాగంలో డిగ్రీ ఉత్తీర్ణత, ఐఐబీఎఫ్ ఫారెక్స్ సర్టిఫికేట్‌తో పాటు ట్రేడ్ ఫైనాన్స్ ప్రాసెసింగ్‌లో రెండేళ్ల పని అనుభవం ఉండాలి.

**వయోపరిమితి:** 31.12.2023 నాటికి 23 నుంచి 32 సంవత్సరాల మధ్య ఉండాలి.

**పే స్కేల్:** నెలకు రూ.48,170-రూ.69,810

**పోస్టింగ్ :** హైదరాబాద్, కోల్‌కతా

**దరఖాస్తు ఫీజు:** జనరల్, ఓబీసీ అభ్యర్థులకు రూ.750 (ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు ఫీజు చెల్లింపు మినహాయింపు ఉంది).

**ఎంపిక విధానం:**

అప్లికేషన్ షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ, డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

**దరఖాస్తు విధానం :**

ఆన్‌లైన్ విధానంలో అప్లయ్ చేసుకోవాల్సి ఉంటుంది.

**ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభతేది:** జూన్ 7, 2024

**దరఖాస్తులకు చివరితేది:** జూన్ 27, 2024

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : తాడేపల్లి సీఐ కళ్యాణ్ రాజు

**మంగళగిరి మేజర్ న్యూస్ :** యువత మత్తు పదార్థాలకు గంజాయికి దూరంగా ఉండాలని తాడేపల్లి సీఐ కళ్యాణ్ రాజు సూచించారు. ఆదివారం సాయంత్రం తాడేపల్లి పోలీస్ స్టేషన్లో మాట్లాడారు మత్తు పదార్థాల వినియోగం కారణంగా యువత జీవితాలు దుర్భరమవుతున్నాయని అన్నారు. మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారని అన్నారు. గంజాయిపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. ఇప్పటికే బృందాలుగా ఏర్పడి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు సిఐ తెలిపారు. గంజాయి రహిత తాడేపల్లిగా చేయాలన్నదే తమ ధ్యేయమని అన్నారు. గంజాయికి బానిసలుగా మారి యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకొంటుందని, దాని వల్ల తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని అన్నారు. గంజాయి రహిత తాడేపల్లి కోసం కృషి చేస్తామన్నారు.



# తాగునీరు, డ్రైనేజీ పనులు సత్వరమే పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వంపై నమ్మకం లేక చాలా టెండర్లు వివిధ దశలలో ఆగిపోయి వున్నాయని, వీటన్నింటిపై అధికారులతో సమీక్ష నిర్వహించి ఏఏ దశల్లో పనులు ఆగిపోయాయి, వాటిని ఏ విధంగా ముందుకు తీసుకువెళ్లాలి అనే విషయాలు చర్చించడం జరిగిందన్నారు. రాజకీయంగా అందరం ఒకమాటపై ఉన్నామని, ఏమైనా సమస్యలు వున్నా అందరూ సమన్వయం చేసుకుందామని, అధికారులందరితో ప్రతి నెలా రివ్యూ పెట్టుకొని సమస్యలను పరిష్కరించుకునేలా ముందుకు వెళతామని తెలిపారు. ఇప్పుడు ప్రభుత్వం వద్ద, కార్పొరేషన్లలో ఫండ్స్ లేవని, త్రాగునీరు ప్రాజెక్ట్స్, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులను రెండు, మూడు సంవత్సరాలు ఆపలేమని, వీటికి నిధులు ఏ విధంగా సమీకరించాలనే విషయమై చర్చించడం జరిగిందన్నారు. ఆగిపోయిన కొన్ని ప్రాజెక్ట్స్ ను గుర్తించడం జరిగిందని, జియంసి కమిషనర్ వీటి మీద క్రొత్త డి పి ఆర్ లు తయారు చేయడం లేదా ఆల్టర్ నేటివ్ గా తయారు చేస్తారని , ఇందుకు 40 నుండి 60 రోజుల సమయం కేటాయించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కొన్ని పనులు చేయాలంటే గుంటూరు నగరపాలక సంస్థ లోని మేయర్, కౌన్సిలర్లు సహకరించకపోతే అధికారులు ఇబ్బందులు పడతారని , సమస్యలను పరిష్కరించడానికి జియంసి బాడి తో మాట్లాడి చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలియజేశారు. నగర వాసులకు అత్యవసరమైన మౌలిక వసతుల కల్పనకు కూడా నిధులు లేని పరిస్థితి ఉందన్నారు. వీలైనంత త్వరగా గుంటూరు నగరంలో తాగునీరు సరఫరా, అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. నిధులు సమీకరించేందుకు ఉన్నటువంటి ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి పెట్టామని , అధికారుల సహకారంతో అర్థాంతరంగా నిలిచిన పనులను త్వరలోనే పూర్తి చేస్తామని మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. ప్రత్తిపాడు శాసన సభ్యులు బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్రంలో విశాఖపట్నం తరువాత సెల్ఫ్ ఫైనాన్స్ కలిగిన అతి పెద్ద కార్పొరేషన్ గుంటూరు అని పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో కార్పొరేషన్ నిధులను వాళ్ళ చేతుల్లోకి తీసుకొని కార్పొరేషన్ చేయాల్సిన పనులను చేయలేని పరిస్థితి కల్పించారన్నారు. గత ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్స్ ఇవ్వలేని పరిస్థితిలో వుందని, మంత్రి గారి ఆధ్వర్యంలో వీటిపై కూలంకుషంగా చర్చించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం గ్రామాల్లో మంచి నీటి సౌకర్యం కల్పించలేదన్నారు. గత తెలుగుదేశం పాలనలో ప్రాజెక్ట్స్‌కు కేటాయించిన నిధులను దారి మళ్లించడం జరిగిందన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను కూడా దారి మళ్లించడం జరిగిందన్నారు. ఇప్పుడు ప్రభుత్వం నిర్వహించే ప్రతి కార్యక్రమానికి నగరపాలక సంస్థ సహకరించాలని కోరుతున్నా నన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు మహమ్మద్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేపట్టిన ప్రాజెక్టులు పూర్తిగా నిర్లక్ష్యానికి గురైన పరిస్థితులు వున్నాయని , శాసన సభ్యునిగా గెలిచి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చే క్రమంలో మంత్రి వర్యులతో కలసి కార్పొరేషన్ ప్రాజెక్టులపై సమీక్షించడం జరిగిందన్నారు. ముఖ్యంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్రాజెక్టు, మంచినీరు ఎక్కడి నుండి ఎంత వాల్యూం వాటర్ వస్తున్నది , గుంటూరులోని పది లక్షల మంది జనాభాకు ఎంత నీరు కావలసి వస్తుందో, గుర్తించిన స్లమ్ ఏరియాలలో ఎంత మంచినీరు సరఫరా జరుగుతున్నది అనే విషయాలపై చర్చించడం జరిగిందన్నారు. రాబోయే వర్షాకాలంలో మురికి నీరు ఇళ్ళల్లోకి ప్రవహించే ప్రమాదం ఉన్నందున అక్కడ చేపట్టవలసిన ముందస్తు జాగ్రత్త చర్యలు, డయేరియా, డెంగ్యూ వ్యాధులు రాకుండా ప్రజలకు మౌలిక వసతులు కల్పించే విధంగా కార్పొరేషన్ అధికారులకు దశ దిశ నిర్దేశించడం జరిగిందన్నారు. ఈ ప్రభుత్వంలో పేదవర్గాలకు పెద్ద ఎత్తున అండగా వుండే కార్యక్రమాలు చేస్తామన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యురాలు గళ్ళ మాధవీ మాట్లాడుతూ త్రాగునీరు, డ్రైనేజీ, రోడ్ల మరమ్మత్తులపై చర్చించడం జరిగిందని , గుంటూరు కార్పొరేషన్ జీరో బడ్జెట్‌గా నిలిచిపోయిందన్నారు. నిధులు ఏ విధంగా సమీకరించవచ్చో ప్రాణాళికాబద్ధంగా ఆలోచించడం జరిగిందన్నారు. రానున్న వర్షాకాలం నేపధ్యంలో ఉత్పన్నమయ్యే సమస్యలను అత్యవసరంగా గుర్తించాలని కమిషనర్‌ను కోరడం జరిగిందన్నారు. రోడ్ల ప్యాచ్ వర్క్స్, విద్యుచ్ఛక్తి సమస్యలు వెంటనే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి వర్యులను కోరడం జరిగిందన్నారు. టౌన్ ప్లానింగ్ సమస్యలపై అవగాహన కల్పించుకొని మంత్రి గారి ఆధ్వర్యంలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నామన్నారు. సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఎస్. ఈ శ్రీనివాస్, , గుంటూరు నగరపాలక సంస్థ ఎస్ ఈ శ్యాం ప్రసాద్, టిడ్కో ఎస్. ఈ కోటేశ్వర రావు, సిటీ ప్లానర్ ప్రదీప్, సియంఓ హెచ్ డా. ఆశ, ఈఈ లు, ఎం హెచ్ ఓ లు, డిప్యూటీ కమిషనర్లు , రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# మద్దతు ధర పెంపు కంటి తుడుపే..

(మొదటి పేజీ తరువాయి)

**ఎకరం వరి ఖర్చులు..**

**ఆకుమడి విత్తనాలు 2000,** దమ్ము 4000, లంకల బాగుచేత 1500, ఊడుపుకి, ఆకుతీత 5000, మందులు జల్లినందుకు కూలి 1500, ఎరువులు, 2 కోటాలకు 5000, పొటాష్, గుళికలు 1200, పురుగుమందులు స్ప్రేర్లు (4సారు) 11000, ఎలుకల నివారణ 500, కోతమిషన్‌కు , ట్రాక్టర్‌కు 6000, ధాన్యం ఆరబోత, పట్టుబడి 2,500, ఏడు బస్తాల ఎరువులు 10000, దాళ్వాలో ఖర్చులు 52,200, మొత్తం కలిపి.. 94,400, ఇవి గాక కౌలు ఖర్చులు 36 బస్తాలు అవుతోంది. ఇవి ఏమాత్రం సరిపోవడం లేదు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర సాగు ఖర్చులకు సరిపోవడం లేదు. రైతులు ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న ప్రధాని మోదీ ఈ రకంగా మద్దతు ధరలు ప్రకటించడం వల్ల ఆదాయం పెరిగే పరిస్థితులు కనిపించడం లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం పునః పరిశీలన చేసి స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం మద్దతు ధరలు ప్రకటించి ఆదుకోవాలని ఆ రైతాంగం కోరుతోంది

**చాలీ చాలని మద్దతు ధర..**

ఖరీఫ్ పంటలకు మద్దతు ధర అంతంత మాత్రమే పెంచారు. సాగు ఖర్చులు విపరీతంగా పెరిగినా ఆ స్థాయిలో మద్దతు ధరలు పెంచలేదు. వరి సాగులో ఎకరానికి సాగు ఖర్చులు రూ. 1,28,400 వరకు అవుతుండగా ప్రస్తుత మద్దతు ?ధర ప్రకారం ఎకరానికి దిగుబడులు ఆధారంగా పరిశీలిస్తే రూ. 87,975 మాత్రమే ఆదాయం లభిస్తోంది. ఈ రకంగా పరిశీలిస్తే కౌలు రైతులు ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తోంది. సాధారణంగా ఎకరం వరి సాగుకు సంబంధించి సాగు ఖర్చులు రూ. 94,600, కౌలు రైతు ఖర్చులు, వడ్డీతో కలిపితే రూ. 34,000, కలిపి మొత్తం ఎకరానికి రూ. 1,28,400 ఖర్చు అవుతోంది. అయితే దిగుబడులు పరిశీలిస్తే రెండు పంటలకు కలిపి మొత్తం 85 బస్తాలు (75 కేజీలు) వస్తే, అందులో కౌలు కింద 36 బస్తాలు తీసివేసి మద్దతు ధర ప్రకారం పరిశీలిస్తే ఎకరానికి రెండు పంటలకు కలిపి మొత్తం ఆదాయం రూ. 87,975 వరకు వస్తోంది. ఈ రకంగా పరిశీలిస్తే రూ. 40,425 వరకు నష్టపోవాల్సి వస్తోంది. మిగిలిన పంటలు పరిస్థితి కూడా అదే విధంగా క,నిపిస్తోంది.

**2024–25 ఖరీఫ్ సీజన్‌కు పంటల కనీస మద్దతు ధరలు (కింటాల్‌కు రూ.)**

2023–24, 2024–25 పెంచిన ధర ఇలా ఉన్నాయి

వరి సాధారణం 2,183 2,300 117
వరి ఏ గ్రేడ్ 2,203 2,320 117
జొన్న హైబ్రీడ్ 3,180 3,371 191
జొన్న మాల్దండి 3,225 3,421 196
సజ్జలు 2,500 2,625 125
రాగి 3,846 4,290 444
మొక్కజొన్న 2,090 2,225 135
కంది 7,000 7,550 550
పెసర 8,558 8,682 124
మినుము 6,950 7,400 450
వేరుశనగ 6,377 6,783 406
పొద్దు తిరుగుడు 6,760 7,280 520
సోయాబీన్ (పచ్చ) 4,600 4,892 292
నువ్వులు 8,635 9,267 632
వలిశలు (నైగర్‌సీడ్) 7,734 8,717 983
పత్తి (మధ్యరకం) 6,620 7,121 501
పత్తి (పొడవురకం) 7,020 గా పెంచారు.

# భక్తులతో కిటకిటలాడిన శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయం



**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలో గల శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పుట అమ్మగా భావించే శ్రీ మహంకాళి అమ్మవారి నీ దర్శించుకునేందుకు సుధూర ప్రాంతాల నుండి భక్తులు మహిళలు ప్రజలు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కోరిన కోరికలు తీరడంతో భక్తులు పొంగళ్ళు నైవేద్యాలు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ పూజారులు తారకనాథ్ సుబ్రమణ్య స్వామి, మణిశర్మ ప్రదీప్ శర్మలు గోత్రనామాలు అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించడంతో భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కుబడులు కానుకలు చెల్లించుకుని తదుపరి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# భక్తిశ్రద్ధలతో చండీ విద్యా సరస్వతి హోమం



**గుంటూరు (సాంస్కృతిక), మేజర్ న్యూస్ :** మల్లారెడ్డి నగర్ ఎంకెఆర్ అయ్యప్ప స్వామి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి ఆలయ 9వ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం చండీ విద్యా సరస్వతి హోమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేద పండితులు శివకుమార్ శర్మ,చంద్రశేఖర్ శర్మ నిర్వహణలో మూలవిరాటుకు, నవగ్రహాలకు, మాలికాపురోత్తమ్మ అమ్మవారికివిశేష అభిషేకాలు, ప్రత్యేక పూజలు,అలంకరణ జరిగాయి. కార్యక్రమంలోఆలయ కమిటీ అధ్యక్షులు మెట్టు కృష్ణారెడ్డి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అన్న చనిపోయాడని.. తమ్ముడు ఆత్మహత్య



**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్ :** తన అన్న చనిపోయాడని మనస్థాపనతో తమ్ముడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం వెలుగు చూసింది. పోలీసుల కథనం ప్రకారం గుంటూరు లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధి డి ఎస్ నగర్ ప్రాంతానికి చెందిన రాయపూడి ఎల్లయ్య (35) ఉరేసుకొని చనిపోయాడు. నాలుగు రోజులు క్రితం మృతుడి అన్న రాయపూడి మూర్తి చనిపోవడంతో ఎల్లయ్య మనస్థాపానికి గురయ్యాడు. అప్పటినుంచి ఫ్లూట్ గా మద్యం సేవిస్తూ తిరుగుతున్నాడు. ఎల్లయ్య భార్య చనిపోవడంతో తనకున్న ఇద్దరు సంతానాన్ని చదువు కోసం హాస్టల్లో చేర్పించాడు. ఇతను డి.ఎస్ నగర్ 13వ లైన్ లో అద్దెకుంటున్న ఇంట్లోనే ఉరివేసుకొని మృతి చెందాడు. గది నుంచి దుర్వాసన రావడంతో చుట్టుపక్కల వారు లాలాపేట పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న లాలాపేట సీఐ పీ.దేవ ప్రభాకర్ మరియు వీఆర్వో కృష్ణ కాంత్ మృతుని యొక్క వివరాలు చుట్టుపక్కల వారిని విచారించి తెలుసుకున్నారు. రుద్రా చారిటబుల్ ట్రస్ట్ అంబులెన్స్ ద్వారా లాలాపేట పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వ మార్చురీకి తరలించారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ దేవ ప్రభాకర్ 'మేజర్ న్యూస్' కు తెలిపారు.

# మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు అభినందనలు



దుగ్గిరాల మేజర్ న్యూస్ రాష్ట్ర రెవెన్యూ మరియు స్టాంప్స్ మంత్రివర్యులుగా బాధ్యతలు చేపట్టిన అనగాని సత్యప్రసాద్‌కు పరిశ వెంకటేశ్వరావు పూల బొకేను అందజేసి అభినందనలు తెలిపారు .

## కృపా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం కృపా ఫౌండేషన్ సేవా సంస్థ నిర్వాహకులు, సంస్థ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పాటిబండ్ల కిరణ్ (అలా కిరణ్ ఆధ్వర్యంలో) గుంటూరు లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గుంటూరు కలెక్టర్ ఆఫీస్ వెనుక ఉన్న ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కాంపౌండ్ వద్ద ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గుండె మెదడుకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించారు. వ్యాధి నిర్ధారణ కోసం ఈసీజీ తో పాటు యాంజియోగ్రామ్ వంటి పలు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ వైద్య శిబిరం పెద్ద ఎత్తున డాక్టర్లు పాల్గొన్నారు. రోగులకు పరీక్షలు చేసి మందులు అందజే శారు.

## పేకాట ఆడుతున్న ఐదుగురు అరెస్ట్



**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధి కొబ్బరి కాయల సాంబయ్య కాలనీ ఖాళీ ప్రదేశం నందు పేకాట ఆడుతున్న ఐదు మంది వ్యక్తులను ఆదివారం గుంటూరు లాలాపేట పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుండి రూ.3020 లు నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సుబ్బారావు తెలిపారు. అసంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారి%శీ%చినట్లు సీఐ దేవప్రభాకర్ తెలిపారు.

## దేశానికి సంపద జీఎస్టీ ఉద్యోగులు




**గుంటూరు, మేజర్ న్యూస్ :** జీఎస్టీ ఉద్యోగులు దేశానికి సంపదని,దేశ ఆర్థిక ప్రగతికి భరోసా అని, భవిష్యత్తు కు దిశ దశ నిర్దేశకులు అని ఏపీ కస్టమ్స్ కమిషనర్ చిరుమామిళ్ల వెంకయ్య చౌదరి అన్నారు. ఆదివారం రామవరపాడులో ని కె.హాస్పిటల్ లో జరిగిన సెంట్రల్ టాక్స్ గెజిటెడ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ 18వ సర్వ సభ్య సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.కస్టమ్స్ కమిషనర్ చౌదరి మాట్లాడుతూ జీఎస్టీ ఉద్యోగులు ఆర్థిక అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. సమన్వయంతో, అంకిత భావంతో ఉద్యోగులు పనిచేయటం డిపార్ట్మెంట్ విజయ రహస్యమన్నారు. భోగాపురం ఎయిర్పోర్టులో కేంద్ర జీఎస్టీ అధికారులు డ్యూటీ చేయాలని డిమాండ్ కు అనుకూలంగా తను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తానన్నారు. మరో అతిథి సెంట్రల్ జీఎస్టీ కమిషనర్ సాదు నరసింహారెడ్డి మాట్లాడుతూ ఐ.ఆర్.ఎస్ అధికారిగా తను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలలోని జీఎస్టీ శాఖలో పనిచేశానని, విషయ పరిజ్ఞానం, సమాధాతలో కేంద్ర జీఎస్టీ ఉద్యోగులే మెరుగైన పనితీరును కనబరుస్తున్నారు. తన హయాంలో ఉద్యోగులకు ఎన్నో మౌలిక సదుపాయాలు, సౌకర్యాలు, కల్పిస్తున్నామన్నారు. తిరుపతి, గుంటూరులో సిబ్బందికి క్వాటర్స్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపే మన్నారు. కేంద్ర జీఎస్టీ ఉద్యోగులకు, రెండు తెలుగు రాష్ట్రాలకు ఉద్యోగులకు కలిపి ఒకే సీనియారిటీ ఉందని, అలాకాకుండా ఏపీ ఉద్యోగులకు ప్రత్యేకంగా సీనియార్టీ ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఆంధ్ర ఏరియా చాలా ఎక్కువ కాబట్టి ప్రత్యేక సీనియార్టీ ఉంటే ఆంధ్రకు ఎక్కువ పోస్టు మంజూరయ్యే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో కేంద్ర జీఎస్టీ ఉద్యోగులు చాలా తక్కువ మంది ఉండటంతో వారిపై పని భారం పెరిగిందన్నారు. సూపర్నెంట్స్ ప్రధాన సంఘం కార్యదర్శి కె.యుగంధర్ కుమార్ మాట్లాడుతూ ఉద్యోగులందరూ సంఘటితంగా ఉంటే సంఘం బలపడుతుందన్నారు.ఈ సందర్భంగా పదవి విరమణ పొందిన 21 మంది సూపర్నెంట్లను కమిషనర్లు గా ఐ.ఆర్ ఎస్. అర్హత పొందిన 10 మంది సూపర్డెంట్లను కమిషనర్ చేతుల మీదగా అసోసియేషన్ సత్కరించింది. ఈ కార్యక్రమంలో జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ అజీమ్, నాగరాజు, రవికుమార్, ఆనందరావు , ఉద్యోగుల సౌత్ జోన్ ఆలిండియా వైస్ ప్రెసిడెంట్ గాదే శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.







## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**పొన్నూరు మేజర్ న్యూస్ :** రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు శంకర నేత్రాలయం జిల్లా అందత్వ నివారణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ నందు ఉచిత కంటి వైద్య నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు వారు గత 50 ఏళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన కొనియాడారు. విద్య వైద్య రంగాలలో అనేక సేవలను రోటరీ క్లబ్ చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా మసూచి, పోలియో నిర్మూలన లో రోటరీ పాత్ర అమోఘం అన్నారు. పాఠశాల లలో మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా విద్యాభివృద్ధికి రోటరీ చేస్తున్న సేవలు మరువరానివన్నారు. శంకరయ్య హాస్పిటల్ తో కలిసి కంటి ఆపరేషన్లు చేయించడం ద్వారా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు కంటిచూపు అందిస్తున్నారన్నారు. ఈ శిబిరం ద్వారా రోటరీ చేస్తున్న వైద్య సేవలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు .ఈ కంటి వైద్య శిబిరం నందు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శుక్లాల ఆపరేషన్ నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. పొన్నూరు పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసు కొనేందుకు వందలాదిగా తరలివచ్చారు. కంటి వైద్య శిబిరానికి వైద్య పరీక్షల కోసం 466 మంది హాజరు కాగా కంటి ఆపరేషన్లకు 306 మంది ఎంపికైనట్లు నిర్వాహకులు తెలిపారు. వీరిని ఈనెల 25, 27, 28 తేదీలలో శస్త్ర చికిత్సలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆపరేషన్ కు ఎంపికైన వారు ఆపరేషన్ కొరకు తమతోపాటు ఆధార్ కార్డు ఆరోగ్యశ్రీ కార్డు జిరాక్స్ కాపీలను తీసుకొని రావాలని తెలిపారు. ఆపరేషన్కు ఎంపికైన వారికి అన్ని సౌకర్యాలను నిర్వాహకులు అందిస్తారని రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు అధ్యక్షులు బండారుపల్లి శ్రీనివాసరావు తెలిపారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెం. 9849220 386, 6302975 214, 855 85 1521 లకు ఫోన్ చేయవలసిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు అధ్యక్ష కార్యదర్శులు బండారుపల్లి శ్రీనివాసరావు ,బోడపాటి రామారావు, సీనియర్ రొటేరియన్లు పాములపాటి రవీంద్రనాథ్, కొత్తమాసు రామకృష్ణ, వెలగా వెంకటేశ్వర్లు ,ఎన్ మేఘనాథ్, తోట భాను ప్రసాద్, కె ఆంజనేయులు, ఎం ఎం ఖుద్దూస్, ఎండి జిలాని, జి ఎం ఎస్ గుప్తా, ఎం ఆదిశేష రావు, జి చౌదరి, జి శివరామకృష్ణ, కే శ్రీనివాస్ శంకర్ కంటి ఆసుపత్రి డాక్టర్లు ,సిబ్బంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్కౌట్ ఎన్ఎస్ఎస్ విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఐదు జిల్లాల సెంట్రల్ జీఎస్టీ నూతన కార్యవర్గం

**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు సెంట్రల్ జీఎస్టీ కమిషన్ రేట్ పరిధిలోని గుంటూరు, కృష్ణ, పశ్చిమగోదావరి, ప్రకాశం, నెల్లూరు జిల్లాల సెంట్రల్ టాక్స్ గెజిటెడ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎంచుకున్నారు. ఆదివారం మధ్యాహ్నం కె హాస్పిటల్ లో జరిగిన కార్యక్రమంలో ఉద్యోగులు ఏకగ్రీవంగా కొత్త కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. నూతన ప్రెసిడెంట్ గా బి. నవీన్ రాజు, జనరల్ సెక్రెటరీగా కె.యుగంధర్ కుమార్,వైస్ ప్రెసిడెంట్ సి.హెచ్ ఈశ్వరరావు, బి.సుకుమార్, జాయింట్ సెక్రెటరీగా ఎం. శ్రీకాంత్, సి.హెచ్ కన్నారావు, ట్రెజరర్ మిక్కిలినేని శ్రీనివాసరావు,రెండు సంవత్సరాలుపాటు నూతన కార్యవర్గం ఉంటుందని తెలిపారు. ఆల్ ఇండియా అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు హెర్బల్ సింగ్, లోక్నాథ్, గారే శ్రీనివాసరెడ్డి సమక్షంలో ఎన్నికలు జరిగాయి.



## యువ నాటికలు పుస్తకావిష్కరణ



**గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ వేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో సంస్కృతి సంగీత సాహిత్య నృత్య నాటక సంస్థ 2023లో యువ నాటికల పోటీలలో బహుమతి పొందిన ఆరు నాటికల యుక నాటికలు గ్రంధావిష్కరణ సభ ఆదివారం జరిగింది. సభకు ప్రముఖ నాటక రచయిత పిన్నమనేని మృత్యుంజయరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న ప్రముఖ నాటక రచయిత డాక్టర్ దీర్ఘాసి విజయభాస్కర్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. సభలో అజోవిభో కందాళం ఫౌండేషన్ అధ్యక్షులు ఆచార్య అప్పాజోస్యుల సత్యనారాయణ, ప్రముఖ రంగస్థల నటులు డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు, సాహితీవేత్త మోదుగుల రవికృష్ణ, రెడ్డి బి.యడ్. కాలేజి ప్రిన్సిపల్ డాక్టర్ శెట్లం చంద్రమోహన్, సంస్థ నిర్వాహకులు సర్రాజు బాలచందర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. సభలో పోటీలో గెలుపొందిన నాటక రచయితలు జాగృతి రచయిత పి.వి. శేషారత్నం, ఉన్మాదం రచయిత వల్లూరు శివప్రసాద్, తల్లిదండ్రులు తస్మాత్ జాగ్రత్త రచయిత మదిర బాబ్లా, బూతం రచయిత బి.వి. శివప్రసాద్, అఆఇఈ రచయిత యన్.యస్. నారాయణబాబు, మేలుకొలుపు రచయిత్రి రావుల కిరణ్మయిలను ఘనంగా సత్కరించి పోటీ బహుమతిని అందజేశారు. సభానంతరం విశ్వశాంతి కల్చరల్ అసోసియేషన్, హైదరాబాద్ వారు వల్లూరి శివప్రసాద్ రచనకు బి.యమ్.రెడ్డి దర్శకత్వం వహించిన ఉన్మాదం నాటికను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

## స్టూడెంట్ కిట్ల పంపిణీకి సిద్ధం : హెచ్ఎం. శోభా దేవి

**దుగ్గిరాల, మేజర్ న్యూస్ :** స్టూడెంట్స్ కిట్లను త్వరగా పంపిణి చేసేందుకు దుగ్గిరాల గ్రామంలోని బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభా దేవి సిద్ధపడుతున్నారు . స్టూడెంట్ కిట్లను త్వరగా పంపిణీ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని శైలజ తెనాలి మండలం కొలకలూరు నందివెలుగు కాజీపేట లోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో సందర్శించి హుకుం జారీ చేసిన నేపథ్యంలో. దుగ్గిరాల బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయు రా లు త్వరగా పంపిణీ చేసేందుకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తుంది .బాలికల పాఠశాలను జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో ఉండే విధంగా తీర్చిదిద్దేందుకు ఇప్పటి నుండే ప్రణాళికను సిద్ధం చేస్తూ ప్రతి కార్యక్రమంలోనూ విద్యార్థులను ముందుండే దిశగా తర్ఫీదు నివ్వడంతో పాటు వ్యక్తిగత శ్రద్ధతో విద్యార్థుల్లో మానసిక నైపుణ్యతను పెంచేందుకు కృషి చేస్తున్నారు.చదువుతోపాటు ఆటల పాటల్లోనూ ముందుండే విధంగా డిబేట్, కాంపిటీషన్స్ తదితర వాటిల్లో పాల్గొనే విధంగా విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చి దిద్దేందుకు అవిరాళంగా కృషి కృషి చేస్తున్న పాఠశాల ఉపాధ్యాయుల. బృందమును గ్రామస్తులు అభినందిస్తున్నారు. పాఠశాలను అన్ని విభాగాలలో ఆదర్శవంతంగా ఉండేందుకు గాను పాఠశాలలో విద్యను అభ్యసించిన ప్రవాస భారతీయుల సహాయ సహకారాలతో పాఠశాల అభివృద్ధికి ఇతోధికంగా కృషి చేస్తున్నారు. ఇటీవల పాఠశాలను జిల్లా ఉప విద్యాశాఖ అధికారి సందర్శించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఆ వెనువెంటనే జిల్లా విద్యాశాఖ అధికారి తెనాలి మండలంలోని గ్రామాలలోని పాఠశాలను సందర్శించి కిట్లను త్వరగా పంపిణి చేయాలని ఆదేశించిన నేపథ్యంలో దుగ్గిరాల బాలికల పాఠశాలలోని విద్యార్థులకు స్టూడెంట్స్ కిట్లను పంపిణీ చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తమ పాఠశాల లను అన్ని రంగాల్లో ముందుండే విధంగా వ్యక్తిగత శ్రద్ధతో తీర్చిదిద్దేందుకు ఆవిరాల కృషి చేస్తే ఉత్తీర్ణత శాతం పెరుగుతుందనే విషయంలో ఎటువంటి అతిశయోక్తి లేదనిపిస్తుంది.

# కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం దేవుడి స్క్రిప్ట్: జీవీ

విసుకొండ, మేజర్‌న్యూస్

రాష్ట్రంలో అరాచక వైసీపీ పతనమై కూటమి ప్రభుత్వం ఘన విజయం సాధించటం దేవుడి స్క్రిప్టే అని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. మండలంలోని అందుగుల కొత్తపాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు చేపట్టిన తిరుపతి పాదయాత్రను ఎమ్మెల్యే జీవీ ఆదివారం జెండా ఊపి ప్రారంభించారు. ఎన్నికల్లో కూటమి విజయం సాధించి,చంద్రబాబు మళ్ళీ ముఖ్యమంత్రి అయ్యి, జీవి ఆంజనేయులు మళ్లీ ఎమ్మెల్యే అయితే కాలినడకన తిరుపతి వచ్చి వెంకటేశ్వర స్వామిని దర్శించుకుంటామని గతంలో మొక్కుకొని ఉన్నారు. కోరిన కోరిక నెరవేరడంతో ఈ పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా జీవి మాట్లాడుతూ ఎక్కడ చేసిన కర్మ అక్కడే అనుభవించాలన్న పెద్దలమాట ఇప్పుడు వైకాపా,మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి విషయంలో నిరూపణఅయిందన్నారు. అయిదేళ్ల పాటు వాళ్లు చేసిన పాపాలన్నింటికీ సరైన మూల్యం చెల్లించుకునే సమయం





ఆసన్నమైంది అన్నారు. వైకాపా అయిదేళ్ల పాలనలో ఆలయాలు,అర్చకులపై సాగించిన దమనకాండ,అపచారాలు ఊరికే పోవన్నారు. చేసిన ప్రతి పాపం వడ్డీతో సహా వారి వెన్నంటే వస్తోందని,ఆ కర్మఫలం నుంచి సైకో గ్యాంగ్‌లో ఎవరూ తప్పించుకునే అవకాశమే లేదన్నారు. ప్రజావేదిక కూల్చివేతతో మొదలు పెట్టి తెలుగుదేశం పార్టీ శ్రేణుల రక్తం చూస్తే అయిదేళ్ల విధ్వంస పాలన సాగించిన జగన్ రెడ్డి కూటమి ప్రభుత్వం అక్రమకట్టడాలను కూల్చివేస్తుంటే పెడబొబ్బలు పెట్టడం ఆశ్చర్యంగా ఉందన్నారు. పైగా పార్టీ కార్యాలయాల పేరిట ఊరూరా ప్యాలెస్‌లు కట్టుకున్న జగన్ వాటిల్లో ఒక్కదా నికైనా అనుమతులు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. ప్రజలు నుంచి కొట్టేసిన డబ్బుతో ప్రభుత్వం నుంచి కొట్టేసిన భూముల్లో అడ్డగోలుగా రాజభవనాలు కట్టుకోవాలని చూడడం వారికే చెల్లిందని ఎద్దేవా చేశారు. తాడేపల్లి వద్ద కూల్చేసిన వైకాపా కార్యాలయం తరహాలోనే రాష్ట్రవ్యాప్తంగా అక్రమంగా ఆ పార్టీ నిర్మించిన భవంతుల పైనా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## నియోజకవర్గ అభివృద్ధికి అండగా నిలవండి

నరసరావుపేట, మేజర్‌న్యూస్



టీడీపీ జెండా ఎగరేసి రెండు దశాబ్దాల దాస్యశృంఖలాలను తెంచుకుని విముక్తి చెంది నరసరావుపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించాల్సిన బాధ్యత మీదేనని ఐటీ, కమ్యూనికేషన్స్, మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ ను విన్నవించారు. నారా లోకేష్ ను ఉండవల్లిలోని నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అభివృద్ధి లేక అవస్థలు పడుతున్న నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలన్నారు. నియోజకవర్గంలో ఉన్న సమస్యలను వివరించారు. తాగునీరు, రోడ్లు ఇతర సమస్యలను వీలైనంత పరిష్కరించాలని ఎమ్మెల్యే డా?? చదలవాడ కోరారు.

## బ్రహ్మశ్రీ డాక్టర్ "చాగంటి" ని సత్కరించిన యువ నేత డాక్టర్ కోడెల శివరాం

నరసరావుపేట, మేజర్‌న్యూస్



ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, బ్రహ్మశ్రీ డాక్టర్ చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు అందరికీ ఆదర్శనీయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యువ నేత డాక్టర్ కోడెల శివరాం కొనియాడారు. పల్నాడు జిల్లా శ్రీ నరసరావుపేట కళా వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాగంటి వారి ప్రవచనాలో యువ నేత డాక్టర్ కోడెల శివరాం ముఖ్య అతిథిగా పాల్గొని బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నవ్యాంధ్రప్రదేశ్ తొలి శాసనసభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావుతో తనకున్న అనుబంధాన్ని యువ నేత డాక్టర్ కోడెల శివరాం తో పంచుకొని కుటుంబ సభ్యుల యొక్క యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గతంలో కోడెల శివప్రసాదరావు మంత్రిగా, శాసనసభాపతిగా కొనసాగిన సమయంలో కళలను ప్రోత్సహిం చేందుకు ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఏర్పాటు చేసేవారన్నారు. పల్నాడు లో ప్రసిద్ధ శైవ క్షేత్రం కోటప్పకొండకు కూడా పలుమార్లు వచ్చి ఆ కోటయ్యను దర్శించుకున్నానని చాగంటి కోటేశ్వరరావు నరసరావుపేట తో, కోడెల కుటుంబంతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు.

## చాగంటి కోటేశ్వరరావును కలిసిన ఎమ్మెల్యే డా. చదలవాడ దంపతులు



నరసరావుపేట, మేజర్‌న్యూస్

నరసరావుపేట ప్రముఖ ప్రవచనకారులు చాగంటి కోటేశ్వరరావును నరసరావుపేట ఎమ్మెల్యే డా. చదలవాడ అరవింద బాబు మర్యాద పూర్వకంగా కలిశారు. నరసరావుపేట పట్టణంలోని జమీందారు ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రవచన కార్యక్రమానికి వచ్చిన చాగంటి కోటేశ్వరరావును కలిసి సత్కరించారు. సమాజం కోసం ఆలోచించే వారి ఆశీర్వాదం కొత్తగా ప్రజాక్షేత్రంలో అడుగు పెట్టిన వారికి ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు.

# లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు





విసుకొండ, మేజర్‌న్యూస్

అతి పురాతనమైన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ఆదివారం స్వామి వారికి పంచామృత అభిషేకం,సుదర్శన హెూమం ఏరువాక పౌర్ణమి నీ పురస్కరించుకొని జాజుల మాల్యాద్రి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో శాసనసభ్యులు జివి ఆంజనేయులు,లీలావతి దంపతులు పీటలపై న కూర్చుని యజ్ఞ కార్యక్రమం,పూర్ణాహుతితో లోక కళ్యాణార్థం కార్యక్రమాన్ని నిర్వహించారు. మాజీ శాసనసభ్యులు మక్కిన మల్లికార్జునరావు,జనసేన నాగ శీను రాయల్,బిజెపి లెనిన్ కుమార్,ప్రత్యేక పూజలులో పాల్గొన్నారు. వారిని ఆలయ మర్యాదలతో సత్కరించిన మాల్యాద్రి భక్త బృందమును ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమమును కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పొట్లూరి సైదారావు,నలబోతుల రామకోటేశ్వరరావు, మోట మర్రి నరసింహారావు,పువ్వాడ కృష్ణ,సన్నిశెట్టి లక్ష్మీనారాయణ,గుంజికాలిం గరాజు,గట్టుపల్లి శ్రీనివాసరావు,పెండ్యాల శ్రీనివాసరావు,పత్తి పూర్ణ సుంకర శ్రీను,ఆలయ మహిళా సేవకులు ఇమ్మని నాగలక్ష్మి,కృష్ణవేణి, భక్తుల రాజేశ్వరి, భక్త బృందం పాల్గొన్నారు.

## శ్రీవారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం



గుంటూరు (సాంస్కృతికం)మేజర్‌న్యూస్

స్థానిక కృష్ణ నగర్ శ్రీ గోదా పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ19వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. మూల విరాట్ కు విశేష అభిషేకాలు, అర్చనలు అలంకరణ జరిగాయి విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహ వచనం, దీక్ష కంకణ ధారణ, అంకురారోపణ, నిత్య హెూమం జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు జనకుదురం శ్రీనివాస్ ఆచార్యులు పర్యవేక్షించారు.

# కార్పొరేట్ యూనియన్ సమావేశం





విసుకొండ, మేజర్‌న్యూస్

కార్పెంటర్ యూనియన్ పెట్టుకొనుటకు సన్నాహక సమావేశం సిఐటియు కార్యాలయంలో అధ్యక్షుడు ఎస్ కె ఖాదర్ భాష అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ వలన లాభాలు,నష్టాలు మంచి చెడులు గురించి మాట్లాడటం జరిగింది. యూనియన్ బాడీ ఎన్నుకోవుటకు ఈనెల 30వ తారీఖు నాడు ఏర్పాటు చేయుటకు సభ్యులు నిర్ణయించినారు. ఈ సమావేశంలో పల్నాడు జిల్లా సిఐటియు అధ్యక్షుడు కే హనుమంత రెడ్డి,సిఐటియు వినుకొండ టౌన్ గౌరవాధ్యక్షుడు బొంకూరు వెంకటేశ్వర్లు,పల్నాడు జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం కోశాధికారి అంగలకుదురు ఆంజనేయులు,సిద్ధి వెంకటరావు,చోడవరపు జగదీష్, కంచర్ల సుబ్రమణ్యం,పప్పూరి వెంకటప్పయ్య,సిద్ధి భూషణం పాల్గొన్నారు.

# సామాజిక సేవలో రోటరీ క్లబ్ గుంటూరు ముందుంటుంది









పెదకూరపాడు (అమరావతి), మేజర్‌న్యూస్
సామాజిక సేవలో రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు ఎప్పుడు ముందుంటుందని, క్లబ్బులోని సభ్యులందరూ సేవా కార్యక్రమాలకు చేయూతనిస్తారని రోటరీ క్లబ్ గుంటూరు అధ్యక్షులు కె.వి. భాస్కరరావు అన్నారు.రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు సహకారంతో జన చైతన్య సమితి ఆధ్వర్యంలో అమరావతిలో నిర్వహిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రానికి 23 కుట్టుమిషన్లను ఆదివారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా భాస్కరరావు మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు ద్వారా అందించిన కుట్టు మిషన్లతో శిక్షణ పొందాలని,పేదవారికి డయాలసిస్ సెంటర్ ప్రభుత్వ వైద్యశాలకు వైద్య పరికరాలు, ఐఏఎస్ అకాడమీకి ఆర్వోప్లాంట్,అవసరమైన చోట సిమెంట్ బల్లలు పంపిణీతోపాటు పలు సేవా కార్యక్రమాలను రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు ద్వారా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు అసిస్టెంట్ గవర్నర్ ముప్పాళ్ళ సుబ్బారావు,రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూర్ కార్యదర్శి చెరుకూరి శ్రీనివాసరావు, రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు ఫాస్ట్ ప్రెసిడెంట్ గద్దిపాటి సుధాకర్,రోటరీ క్లబ్ అఫ్ గుంటూరు ట్రెజరర్ పి.వి. సత్యనారాయణ, ప్రతినిధులు గాలి సుబ్బారావు, కొత్త అరుణ్ కుమార్, సిహెచ్. ఆదినారాయణ, ఎ.ప్రదీప్ కుమార్,గోగినేని సాంబశివరావు,వజ్జా రంగారావు, కె.జగదీష్,జన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్ని బాబు,కార్యదర్శి తుల్లూరి సాంబశివరావు, షేక్ లియాఖత్ అలీ, వెలితోటి అనిల్ కుమార్,అన్నవరపు స్టాలిన్ బాబు, గుడిపూడి విజయబాబు,గొటెం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థినికి లాప్ టాప్ అందజేత



సత్తెనపల్లి,మేజర్‌న్యూస్
పట్టణంలోని రఘురామ్ నగర్‌కు చెందిన కొట్టూరు శ్రీలక్ష్మి అనే విద్యార్ధినికి ఉద్యోగ అవసరాల నిమిత్తం లాప్ టాప్ అవసరం ఉంది. విషయం తెలుసుకొని విద్యార్థినికి చేయూతనివ్వాలనే సంకల్పంతో మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐ మాగులూరి భానుప్రకాశ్ సహకారంతో నియోజకవర్గ శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ చేతుల మీదుగా లాప్ టాప్ అందించారు. ఈ సందర్భంగా మాగులూరి ఫౌండేషన్ వారిని ఎమ్మెల్యే కన్నా అభినందించారు. విద్యార్థులకు మేలైన అవసరమైన సాయాన్ని చేయటం గొప్ప విషయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కోమటినేని శ్రీనివాసరావు, కుంచనపల్లి కిరణ్, ఏపూరి సుబ్బారావు,ఏపూరి లక్ష్మీనారాయణ,అంచుల నరసింహారావు, పాల్గొన్నారు.

## బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం తెదేపా లక్ష్యం : గంగాధర్



పెదకూరపాడు, మేజర్‌న్యూస్
రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చమనాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసినటువంటి తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాయి బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు మద్దిరాల గంగాధర్ అనంతరం ఆయన మాట్లాడుతూ బలహీన వర్గాల యొక్క అభివృద్ధి సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని ఆయన అన్నారు. వీరిని ఆర్థికంగా రాజకీయంగా సామాజికంగా సమాజంలో తగినటువంటి గుర్తింపు ఉండే విధంగా తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. పార్టీ కోసం పని చేసినటువంటి ప్రతి ఒక్కరికి తగిన ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. బిసి డెకరేషన్ లో ఇచ్చినటువంటి అన్ని సామాజికవర్గల సంక్షేమ అభివృద్ధి ధ్యేయంగా తెలుగుదేశం ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు

## “అయ్యన్న” కు స్పీకర్ పదవి ఇవ్వడం కోడెల హర్షం



సత్తెనపల్లి, మేజర్‌న్యూస్
మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు , కోడెల కుటుంబానికి అత్యంత ఆప్తులు చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన సభాపతిగా ఎన్నిక కావటం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని స్వర్గీయ డాక్టర్ కోడెల శివప్రసాదరావు తనయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, యువనేత డాక్టర్ కోడెల శివరాం హర్షం వ్యక్తం చేశారు. విజయవాడలోని స్పీకర్ క్యాంపు కార్యాలయంలో ఆదివారం నూతన స్పీకర్ అయ్యన్నపాత్రుడును మర్యాదపూర్వకంగా కలుసుకొని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శివరాం మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ యొక్క నిరంకుశ పాలనను తరిమి కొట్టి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రజలు చంద్రబాబును ముఖ్యమంత్రిని చేశారని కొనియాడారు. శాసనసభలో సభ్యులందరినీ ఏకతాటిపై నడిపే సత్తా గల నాయకుడు అయ్యన్నపాత్రుడు అని డాక్టర్ కోడెల శివరాం కొనియాడారు. తనను ఎంతో ఆప్యాయంగా కలవడానికి వచ్చిన తన స్నేహితుని కుమారుడు డాక్టర్ కోడెల శివరాంను శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు సాదరంగా ఆహ్వానించి ఆత్మీయంగా పలకరించారు. కార్యక్రమంలో కోడెల వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,కోడెల అభిమానులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆత్మగౌరవ సభను జయప్రదం చేయండి



విజయపురిసౌత్, మేజర్‌న్యూస్
నాగార్జున సాగర్, విజయపురిసౌత్ లో మహాజన నేత మంద కృష్ణ మాదిగ ఆదేశాలు మేరకు ఎమ్మార్పీఎస్ 30 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్ లో జరుగు మాదిగల ఆత్మగౌరవ కవతును జయప్రదం చేయడం కోసం ఈరోజున మాచర్ల నియోజకవర్గ పరిధిలోని మాచర్ల మండలంలోని నాగార్జున సాగర్, విజయపురి సౌత్ ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు ఎన్ మోహన్ మాదిగ అధ్యక్షతన ఎం పి ఎస్ అధ్యక్షుడు పి. జోసెఫ్ మాదిగ ముఖ్య అతిథిగా సమావేశం నిర్వహించారు వారు మాట్లాడుతూ మాదిగలు ఉపకులాల ప్రజలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అభివృద్ధి చెందాలి అంటే ఎస్సీ లను ఏ బి సి డి లుగా వర్గీకరిస్తేనే జరుగుతుంది, ఇప్పుడు అటు కేంద్రంలోను ఇటు రాష్ట్రంలోన ఎస్సీ వర్గీకరణకు అనుకూల ప్రభుత్వాలు ఉండడం హర్షించదగ్గ విషయం అని జులై 7 న వరంగల్ లో జరుగు మాదిగల ఆత్మ గౌరవ కవాతును జయప్రదం చేయడం కోసం నాగార్జున సాగర్ రైట్ బ్యాంకు నుండి మరియు చుట్టూ ప్రక్కల గ్రామలనుండి ప్రతి మాదిగ విద్యార్థి, ఉద్యోగస్థులు, యువకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు ఈ సమావేశంలో సీనియర్ నాయకులు బీ కుమార్ మాదిగ, పి సందీప్ మాదిగ, ఎన్ అహరోను మాదిగ ఎన్ బాబు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## మాచర్లను పల్నాడు జిల్లా కేంద్రంగా ప్రకటించాలి: సైదా సూరజ్



మాచర్ల, మేజర్‌న్యూస్
వెనుకబడిన పల్నాడు అభివృద్ధి చెందాలంటే మాచర్ల లేదా గురజాలను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని సామాజిక కార్యకర్త ఉద్యమకారుడు షేక్ సైదా సూరజ్ ప్రభుత్వాన్ని కోరారు.ఆదివారం సైదా సూరజ్ విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారిన పల్నాడు అభివృద్ధికి మాత్రం పాలకులు కృషి చేయడం లేదన్నారు. మాచర్ల,గురజాల ప్రాంతంలో జిల్లా కేంద్రం ఏర్పాటుకు వేలాది ఎకరాలు ప్రభుత్వ భూములు ఉన్నాయన్నారు. మాచర్లకు కూత వేట దూరంలో నాగార్జునసాగర్ రిజర్వాయర్ అందుబాటులో ఉందని, జిల్లా కేంద్రంగా మాచర్లను ప్రకటిస్తే చుట్టుపక్కల ఉన్న వందలాది తండాలు అభివృద్ధి లోకి వస్తాయన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటకు మాచర్ల చాలా దూరమైందని, తద్వారా ఈ ప్రాంత వాసులకు సరైన, విద్య, వైద్యం అందక ఎంతోమంది ఇబ్బందులు పడుతున్నారన్నారు.అదే మాచర్లను పలనాడు జిల్లాకేంద్రంగా ప్రకటిస్తే ఈ ప్రాంతంలో ఎన్నో పరిశ్రమలు, కార్పొరేట్ స్థాయి వైద్యశాలలు,జిల్లా ఉన్నతాధి యంత్రాంగమంతా ఈ ప్రాంతంలోనే ఉంటుందన్నారు. గతంలో ప్రతిపక్షం లో ఉన్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తాము అధికారంలోకి వస్తే మాచర్లను లేదా గురజాలను జిల్లా కేంద్రంగా ప్రకటిస్తామని ఇచ్చిన హామీని ఆయన గుర్తు చేశారు. అదేవిధంగా మాచర్ల ఎమ్మెల్యేగా విజయం సాధించిన జూలకంటి బ్రహ్మా రెడ్డి ఈ ప్రాంత అభివృద్ధికి దృష్టి సారించాలని ఆయన కోరారు. అబ్దుల్ కలాం సేవాసమితి అధ్యక్షులు పాషావలి, చాకలి ఐలమ్మ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మన్నెం పాండురంగారావులు మాట్లాడుతూ పల్నాడు ప్రాంతంలోని మాచర్ల, కారంపూడి, గురజాల పూర్వం నుండి ప్రత్యేక గుర్తింపును సంతరించుకున్నాయన్నారు. అయినా ఈ ప్రాంతం దశాబ్దాలు గడుస్తున్న అభివృద్ధికి మాత్రం నోచుకోవడం లేదన్నారు. ఇలా ఎంతో పేరు ప్రఖ్యాతులు ఉన్న పలనాడులో ఈ ప్రాంతం అన్ని విధాలుగా వెనుకబడి ఉందని, పాలకులు పట్టించుకోకపోతే ఎన్ని దశాబ్దాలు గడిచినా ఇదే పరిస్థితి కొనసాగుతుందన్నారు. ఇప్పటికైనా గురజాల, మాచర్ల ఎమ్మెల్యేలుగా అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన యరపతినేని శ్రీనివాసరావు, జూలకంటి బ్రహ్మారెడ్డి ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకు వెళ్లేలా కృషి చేసి పల్నాడు ప్రాంత అభివృద్ధికి పాటుపడాలని వారు కోరారు.

# రామలింగేశ్వర స్వామి ఆలయానికి త్వరలోనే మహర్ధశ









వినుకొండ, మేజర్‌న్యూస్

ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడంతో పాటు వినుకొండ కొంగు బంగారం అయిన రామలింగేశ్వర స్వామి ఆలయానికి త్వరలోనే మహర్ధశ తీసుకు వస్తామని స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు.ఎన్నో ఏళ్లుగా ఏళ్లు గా ఎదురుచూస్తోన్న ఆ పనులన్నీ పూర్తిచేసి సకల వసతులతో అందరికీ స్వామి దర్శన భాగ్యం కలిగేలా చేస్తామని పునరుద్ఘాటించారాయన. వినుకొండ కొండపై ఉన్న గంగా పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయ మెట్ల మార్గాన్ని, ఘాట్‌రోడ్‌ను అధికారులతో కలిసి ఆదివారం ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పరిశీలించారు.ఇంజినీర్లతో కలిసి మెట్ల మార్గంతో పాటు ఘాట్‌రోడ్ పరిశీలించారు.మెట్లమార్గం పునరుద్ధరణకు చేపట్టాల్సిన పనులపై అధికారులతో చర్చించారు.ముందుగా వరసిద్ధి వినాయకస్వామి వద్ద జీవీ ఆంజనేయులు లీలావతి దంపతులు,మల్లికార్జునరావు పూజలు నిర్వహించారు. అనంతరం జీవీ మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో అనుకున్నరీతిలోనే ఏడుకు ఏడు అసెంబ్లీలతో పాటు ఎంపీ స్థానాన్ని భారీ మెజార్టీలతో గెలిపించిన ప్రజానీకానికి ధన్యవాదాలు తెలిపారు.వినుకొండ ప్రజలందరి ఆశీస్సులతోనే 3వసారి శాసనసభ్యుడిగా గెలిచానని,అందుకు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. తెలుగుదేశం,జనసేన,బీజేపీ నాయకులు,కార్యకర్తలు అహర్నిశలు కష్టపడి గెలిపిండం ఎప్పటికీ మరిచిపోలేనని అన్నారు.ఇచ్చిన ప్రతిమాట నెరవేర్చే దిశగానే ఒక్కొక్క అడుగు ముందుకెస్తామన్నారు.అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం తర్వాతి రోజే లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో పూజలు,మొక్కుబడి చెల్లించి మెట్ల మార్గం పరిశీలనకు రావడమే అందుకు నిదర్శనమన్నారు.వరసిద్ధి వినాయకస్వామి వద్ద పూజలు చేసిన తర్వాత ఎమ్మెల్యేగా మొదటి కార్యక్రమం ప్రారంభించినట్లు తెలిపారు.వైసీపీ ప్రభుత్వం అయిదేళ్లు మెట్లమార్గం మూసివేసి భక్తులు వెళ్లేందుకు దారి లేకుండా చేశారన్నారు.కొండపైన బ్లాస్టింగ్ తర్వాత కూడా మెట్లమార్గం బాగు చేయక పోవడం దారుణమన్నారు.ఇక ఆలయ అభివృద్ధి,మరమ్మతుల పనులపై ఏమాత్రం ఆలస్యం జరగదని,భక్తుల కోరిక మేరకు ఆ పనుల కోసం ప్రత్యేక కమిటీ వేసి బాధ్యతలు అప్పగిస్తామన్నారు.రామలింగేశ్వరస్వామి గుడి గత కమిటీనే బలోపేతం చేసి అవసరమైతే భక్తుల విరాళాలతో పాటు తామంతా సాయం చేసి మెట్లమార్గం త్వరలోనే పూర్తయ్యేలా చూస్తామన్నారు. అలానే ఘాట్ రోడ్ కూడా పూర్తి చేస్తామన్నారు.పైకి తారురోడ్డుతో పాటు కొండపై రామలింగేశ్వరస్వామి గుడి నిర్మాణాన్నీ పూర్తి చేయాల్సి ఉందన్నారు.ఆ విషయంలో స్థానిక శాసనసభ్యుడిగా ఆలయ కమిటీ వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు.తారురోడ్ వేయడానికి నిధులు సరిపోవని అధికారులు తన దృష్టికి తీసుకొచ్చారని, మళ్లీ అంచనాలు వేయించి తారురోడ్ వేయించడానికి అవసరమైన నిధులు తీసుకొస్తామన్నారు.ఘాట్‌రోడ్ నిర్మాణానికి ఇంకా ఏమేమి అవసరమో అంచనాలు వేయించి త్వరలోనే చంద్రబాబు సహకారంతో ఈ ఘాట్‌రోడ్‌ను పూర్తి చేస్తామని తెలిపారు.తర్వాత మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు భక్తుల కోరిక మేరకు మెట్ల మార్గాన్ని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు జీవీ ఆంజనేయులుతో కలిసి పూజ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.ఆ దారిలో వెళ్లి దేవుడిని దర్శించుకోవాలన్నది నాలుగేళ్లుగా తమ కోరికని అన్నారు.మెట్ల మార్గం ద్వారా ఎంతోమంది కొండపైన శివుడిని దర్శించుకుంటారని తెలిపారు.ఘాట్‌రోడ్ నిర్మించినప్పటికీ భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా ఈ మెట్ల మార్గాన్ని ఉంచాలని గతంలో తాను సూచించినా చెవిటివాడి ముందు శంఖం ఊదినట్లే అయిం దని,జీవీ రాకతో ఇంతకాలానికి మళ్లీ మంచిరోజులు వచ్చాయన్నారు.ఆనాడు కమిటీ ఏర్పాటు చేసి ఘాట్‌రోడ్ నిర్మాణానికి జీవీ ఆంజనేయులు దంపతులే కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారని,మళ్లీ ఈనాడు ఆ కమిటీని పూర్తి స్థాయిలో వినియోగించుకుని ఆయన ఆధ్వర్యంలోనే పూర్తి చేస్తారన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కొణిజేటి నాగశ్రీను రాయల్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శాలివాహనలను అన్ని విధాలు గా ఆదుకుంటాం



గుంటూరు, మేజర్‌న్యూస్

మంగళగిరి టీడీపీ కార్యాలయం నారా లోకేష్ నీ కలిసిన శాలివాహన నాయకుడు ఈమని బాలు గత ప్రభుత్వం లో శాలివాహనలకి ఎటువంటి గుర్తింపు లేదు మరియు సమస్య ఏమి అయినా చెప్పుకోవాలి అంటే స్పందించే నాయకుడు లేడు అని ఈమని బాలు తెలియజేశారు .అదేవిధంగా టీడీపీ తో మరియు ముఖ్యమంత్రి చంద్ర బాబు , యువ నాయకుడు నారా లో గాకేష్ నాయకత్వం లో అన్నీ కులాల వారికి తగిన న్యాయం జరుగుతుంది అని మాకు ఆ నమ్మకం ఉంది అని ఆశాభావం వ్యక్తంచేశారు.

## విద్యార్థులకు నగదను బహుకరించిన వీరబ్రహ్మేంద్ర చారిటబుల్ ట్రస్ట్




దుగ్గిరాల, మేజర్ న్యూస్

దుగ్గిరాల గ్రామంలోని బాలికల పాఠశాల విద్యార్థులకు ఆదివారం వీరబ్రహ్మేంద్ర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నగదు ను. బహుమ తిగా అందజేశారు. దుగ్గిరాల మండలంలో అత్యధిక మార్కులు సాధిం చిన మీనాక్షికి 3000 రూపాయలు. తబసమ్‌కు 2000 రూపా య లు సంజన మరియు స్మైలీ కి వెయ్యి రూపాయలు చొప్పున వీరబ్ర హ్మేంద్ర చారిటబుల్ ట్రస్ట్ తెనాలి నగదు అందించినట్లుగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభా దేవి తెలిపారు. పాఠశాల విద్యార్థులకు నగదును అందజేసిన చారిటబుల్ ట్రస్ట్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.

## అంగన్వాడీల కష్టం తెలిసిన ఏకైక పార్టీ తెలుగుదేశం: జీవీ





వినుకొండ, మేజర్‌న్యూస్

రాష్ట్రంలో అంగన్వాడీల కష్టం తెలిసిన ఏకైక పార్టీ తెలుగుదేశం మాత్రమే అని శాసనసభ్యులు జీవి ఆంజనేయులు అన్నారు.నియోజకవర్గంలోని అన్ని మండలాల అంగన్వాడీ టీచర్లు ఆదివారం జీవీ ఆంజనేయులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా భారీ మెజారిటీతో గెలుపొందిన జీవికి పుష్పగుచ్చం,పూలమాలలతో వారు సన్మానించి మిఠాయిలు పంచిపెట్టారు.ఈ సందర్భంగా జీవి మాట్లాడుతూ మొదటినుంచి జీతాలు పెంచినా,సౌకర్యాలు కల్పించినా,ఒక అంగన్వాడీని ఎమ్మెల్యేను చేసినా తమ అధినేత,రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబుకే సాధ్యమని అన్నారు. త్వరలో నే అంగన్వాడీ టీచర్లు,ఆయాల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా కూడా 5 ఏళ్లకు పైబడిన చిన్నారులను ప్రాథమిక పాఠశాలలో చేర్పించడంలో శ్రద్ధ చూపాలన్నారు.తక్కువ,అతి తక్కువ బరువు కలిగిన పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించి పర్యవేక్షణతో కూడిన ఆహారం అందివ్వాలని సూచించారు.ఒక ఎమ్మెల్యే అభ్యర్థిగా అంగన్వాడీ టీచర్ ను చంద్రబాబు ఎంపిక చేసినప్పుడు అంతా ఆశ్చర్యపోయారని, కానీ ఇప్పుడు ఆ అంగన్వాడీ టీచర్ ఎమ్మెల్యేగా అందరి ముందు నిల్చున్నారంటూ తూర్పుగోదావరి జిల్లా రంపచోడవరం నియోజకవర్గం నుంచి మిరియాల శిరీష కథ గురించి వివరించారు. 2014,19 మధ్య తెలుగుదేశం పార్టీ హయాంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాల వేతనాలు భారీగా పెంచిన విషయాన్నీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. అప్పట్లో 7500 రూపాయలలు ఉన్న అంగన్వాడీ టీచర్ వేతనాన్ని 10,500 రూపాయలు.4,500గా ఉన్న ఆయాల వేతనాలను 6 వేలకు పెంచింది చంద్రబాబే అన్నారు.అలానే అంగన్వాడీలకు స్మార్ట్ ఫోన్లను కూడా ఇచ్చామన్నారు.రాష్ట్రంలో శిశు మరణాల సంఖ్య తగ్గించేందుకు చిన్నపి ల్లలు చనిపోకుండా ఉండేలా చర్యలు చేపడతామని చెప్పారు.గర్భిణీలు సురక్షి తంగా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.చివరిగా అంగ న్వాడీ టీచర్ల మిగిలిన సమస్యలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే జీవీ ప్రజా ప్రభుత్వంలో అందరికీ త్వరలో మేలు జరుగుతుందనే నమ్మకంతో ఉండాలన్నారు.

## స్వర్గీయ కొల్లి సామ్రాజ్యంకు ప్రముఖుల నివాళులు

మంగళగిరి టౌన్, మేజర్‌న్యూస్

మంగళగిరి వాణి ట్యుటోరియల్ లో ఆదివారం ట్యుటోరియల్ వ్యవస్థాపకులు కొల్లి నాగేశ్వరరావు (కేఎన్ఆర్) సతీమణి స్వర్గీయ కొల్లి సామ్రాజ్యం సంస్మరణ కార్యక్రమం జరిగింది. పలువురు ప్రైవేట్ విద్యాసంస్థల ప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు హాజరై సామ్రాజ్యం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ గంజి చిరంజీవి, వీజే విద్యాసంస్థల డైరెక్టర్ ప్రగడ రాజశేఖర్, ఎస్ఎల్ఎం చైతన్య హైస్కూల్ డైరెక్టర్ శిందే బాలకృష్ణ, నిర్మల జూనియర్ కాలేజీ డైరెక్టర్ వివి ప్రసాద్, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు అవ్వారు సత్యనారాయణ, వీసం వెంకటేశ్వరరావు, డాక్టర్ ఓంకార మూర్తి, వి గోపిరెడ్డి, కాట్రూ రామారావు, కొల్లి శ్రీను తదితరులు సామ్రాజ్యంకు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.



# యడవల్లి దళిత రైతులకు న్యాయం జరిగినా?

**యడవల్లి రైతులకు టీడీపీ పెద్దలు అండగా నిలుస్తారా?**

**ఇప్పుడు చూపంతా టీడీపీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు, ఎంపీ కృష్ణదేవరాయలులపైనే**





చిలకలూరిపేట మేజర్ న్యూస్: ప్రతిసారి ఇక్కడి రైతులు నష్టపోతునే ఉన్నారు. తాము దళిత రైతుల పక్షపాతుల మని, నమ్మించి దగా చేసిన వైసీపీ ప్రభుత్వంలో అన్యాయం జరిగిందని తమకు న్యాయం చేయాలని చిలకలూరిపేట మండలం యడవల్లిలోని దళిత రైతులు కోరుతూ వచ్చారు. గతంలోనూ పలు మార్లు నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాజీ మంత్రి, ప్రస్తుత చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావును కోరుతూ వచ్చారు. అప్పట్లో ప్రభుత్వం లేదు. చెప్పినా వినే నాథుడు లేరు. కాని తాము దళితరైతులకు అండగా ఉంటామని, ప్రభుత్వం వచ్చాక న్యాయం చేస్తామని దళిత రైతులకు హామీ ఇచ్చారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అఖండ విజయం సాధించింది. తమ కష్టాలు తీరనున్నారని, తమకు న్యాయం జరగనుందని యడవల్లి రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎంపీ, ఎమ్మెల్యేలు సైతం ఈ విషయంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

**అసలేం జరిగిందంటే... ?**

కొన్ని దశాబ్దాల క్రితం ఉమ్మడి గుంటూరు జిల్లా చిలకలూరిపేట మండలం యడవల్లి గ్రామంలో భూములను ప్రభుత్వం ఎస్సీలకు అసైన్‌మెంట్ చేసింది. వాటిల్లో కొన్ని సంవత్సరాల పాటు మెట్ట పంటలు సాగు చేసేవారు. ఆ తర్వాత భూములు పలువురు చేతులు మారాయి. దీనిపై జిల్లా స్థాయి నుంచి సుప్రీంకోర్టు వరకు కేసులు నడిచాయి. గత ఏడాది కోర్టు కేసు పరిష్కారమైంది. ఇక్కడ మొత్తం 78.421 హెక్టార్ల భూమి ఉన్నది. ఇటీవలే కొంతమంది అసైన్‌మెంట్ దారుల వారసులను ప్రభుత్వం గుర్తించి నష్టపరిహారాన్ని చెల్లించి ఆ భూములను స్వాధీనం చేసుకుంది. అయితే ప్రభుత్వం ఇచ్చిన పరిహారం సరిపోదని, ఎకరానికి కనీసం రూ.కోటికి పైగా నష్టపరిహారం చెల్లించాలని వామపక్షాలు పోరాటం చేశాయి.. భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే వ్యవహారంలో వైసీపీకు చెందిన మాజీ మంత్రి విడదల రజిని ముఖ్య పాత్ర పోషించారు. బ్లాక్ పెరల్ గ్రానైట్‌కు ఆ భూములు నిలయం. తొలుత ఎస్సీల నుంచి ఆ భూములను లాక్కొన్నారు. అనంతరం ఏపీఎండీసీకి కేటాయించారు. ఆ భూమిలోని నల్ల బంగారం నిక్షేపాలను దక్కించుకునేందుకు వైసీపీ నేతలు రాజమార్గంలో చక్రం తిప్పారు.. ఇందుకు ప్రభుత్వ పెద్దలు పూర్తి సహాయ సహకారాలు అందించారు. రూ.వందల కోట్ల ఆదాయం తెచ్చి పెట్టే ఈ గనులను ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ ద్వారానే రాజమార్గంలో కేటాయించే ప్రక్రియ చకచకా జరిగిపోయింది. ఈ భూమిలో బ్లాక్‌పెరల్ కలర్ గ్రానైట్ నిక్షేపాలు పుష్కలంగా ఉన్నాయని శాటిలైట్ మ్యాప్‌ల ద్వారా గుర్తించారు. . భూములపై అడ్డంకులు దాదాపుగా తొలగిపోవడంతో రెయిజింగ్-కమ్-సేల్ క్రాంటాక్ట్ ప్రాతిపదికన కేటాయించేసింది. నాడు ప్రతిపక్ష నేతగా ఉన్న వైఎస్ జగన్? ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా చిలకలూరి పేట వచ్చారు. బాధితులకు న్యాయం చేస్తామని, ప్రభుత్వం భూమిని తీసుకుంటే పరిహారంతోపాటు అంతే భూమిని ఇస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు అధికారంలో ఉండి ఎస్సీ ఎస్టీల భూములకు ఎసరు పెట్టారు. చట్టాలను చాప చుట్టేసి ఇష్టారీతిన భూములను లాగేశారు. దీనిపై బాధితులు తిరుగుబాటుకు సిద్దయయ్యారు.

**బాధితులకు న్యాయం జరుగుతుందా..?**

ఎవరైనా మోసం చేస్తే బాధితులు ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తారు. అండగా నిలవాలని వేడుకుంటారు. అదేం విచిత్రమో లా చిలకలూరిపేటలో పేద ఎస్సీ, ఎస్టీలను వైసీపీ ప్రభుత్వమే దగా చేసింది. బడాబాబులకు పేదల భూములు కట్టబెట్టేందుకు అధికారులే పావులు కదపారు. దళితుల భూముల్లో గ్రానైట్?నిక్షేపాలు ఉన్నట్లు గుర్తించి పెద్దలు గద్దల్లా వాలిపోయి, పదో పరకో ఇచ్చి భూములు స్వాధీనం చేసుకున్నారు.

ఈ అన్యాయాన్ని నిరసిస్తూ బాధితులు ఆందోళన బాట పట్టారు. వారికి టీడీపీ నాయకులు అండగా నిలిచారు. మరి టీడీపీ ప్రభుత్వంలో దళిత రైతులకు న్యాయం జరుగుతుందా?

## అవమానం చంద్రబాబులో కసిని పెంచింది

### ఆ కసే విజయానికి కారణమైంది

### గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



పిడుగురాళ్ల మేజర్‌న్యూస్: ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని చవిచూసిన అనంతరం తమ పార్టీ ఓటమికి కారణాలను వైఎస్సార్ సీపీ గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు విశ్లేషించారు. చంద్ర బాబును అరెస్టు చేయడం, తమ పార్టీలోని కొందరు నేతలు బూతులు తిడుతూ వ్యాఖ్యలు చేయడం లాంటి అవమానాలు చంద్రబాబుతో పాటుగా తెలుగుదేశం పార్టీలో కసిని పెంచా యని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో టీడీపీ కూటమి ప్రభంజనంలో కొట్టుకుపోయిన వారిలో కాసు మహేష్ రెడ్డి కూడా ఉన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యేగా గురజాల అసెంబ్లీ స్థానం నుంచి వైఎస్సార్ సీపీ తరపున పోటీ చేసిన కాసు మహేష్ రెడ్డి భారీ ఓట్ల తేడాతో ఓటమి చవిచూశారు. తాజాగా ఆయన ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఓటమికి గల కారణాలను విశ్లేషించారు. వైఎస్సార్ సీపీలోని కొందరు నేతలు నోటికొచ్చినట్టు తిట్టి, ఎన్నికల్లో అందుకు మూల్యం చెల్లించుకున్నారని కాసు మహేష్ రెడ్డి వెల్లడించారు. ముఖ్యంగా టీడీపీ నుంచి వైసీపీలోకి వచ్చిన కొందరు నేతలు బూతులు తిట్టారని, పైగా చంద్రబాబును అరెస్టు చేయడం జరిగిందని, అలాంటి అవమానాలు చంద్రబాబులోనూ, టీడీపీ నేతల్లోనూ కసి పెంచాయని చెప్పారు. ఎవరినైనా అవమానాలకు గురి చేస్తే వారు కసితో రగిలిపోయి విజయం సాధిస్తారని చరిత్ర చెబుతోందని, ఈ ఎన్నికల్లో చంద్రబాబు విషయంలో జరిగిందీ అదేనని కాసు మహేష్ రెడ్డి స్పష్టం చేశారు. రామాయణ, మహాభారత పురాణాలు కూడా ఇదే చెబుతున్నాయని, జగన్ కూడా ఇప్పుడు అదే కసితో పని చేయాలని అన్నారు. తక్కువ స్థాయి మద్యం బ్రాండ్లు కూడా వైసీపీ ఓటమికి దారి తీశాయని, మద్యం తాగే వారు తమ పార్టీకి ఓటేయలేదని చెప్పారు. రాష్ట్రంలో మద్యం పాలసీ మార్చాలని సజ్జలకు, విజయసాయిరెడ్డికి చెప్పినా పట్టించుకోలేదని వివరించారు.

రాష్ట్రంలో పాతిక శాతం మందు బాబులు ఉంటారని, వారంతా ప్రభుత్వానికి వ్యతిరేకంగా మారారని తెలిపారు. నాసిరకం మద్యాన్ని అధిక ధరలకు అమ్ముతూ ఉన్నారని టీడీపీ చేసిన ప్రచారం మందబాబులపై బాగా ప్రభావం చూపిందని పేర్కొన్నారు. ఇసుక విధానం, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ కూడా పేదలపైనా, ఇతర వర్గాల ప్రజలపైనా ప్రభావం చూపాయని గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి వెల్లడించారు.

## నియోజకవర్గ ప్రజలకు మంచిరోజులొచ్చాయి:ఎమ్మెల్యే జీవీ



వినుకొండ, మేజర్‌న్యూస్:అయిదేళ్ల ప్రార్థనలు ఫలించి వినుకొండ నియోజకవర్గం ప్రజలందరి సమస్యలు తీరే మంచిరోజు లు వచ్చాయని స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు.పట్టణంలోని కొండమెట్ల వద్ద స్వయంభు శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో ఆదివారం జరిగిన పూర్ణాహుతి కార్యక్రమంలో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు దంపతులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు పాల్గొన్నారు. అక్కడ 41 రోజులపాటు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు.పౌర్ణమి సందర్భంగా లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో నిర్వహించిన అభిషేకం, ప్రత్యేక హెూమంలో జీవీ దంపతులు,మక్కెన పాల్గొనగా వేదపండితులు, ఆలయ కమిటీ సభ్యులు వారికి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. పూజల అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.అనంతరం జీవి మాట్లాడుతూ నియేజకవర్గం ప్రజలు తనపై ఎంతో నమ్మకంతో మూడవసారి అద్భుతమైన మెజార్జీతో గెలిపించారని,అలా గెలిపించిన ప్రజానీకానికి పేరుపేరునా నమస్కారాలు తెలియజేసారు.విశేషపూజల్లో పాల్గొనందు కు ఎంతో సంతోషిస్తున్నట్లు తెలియజేశారు.శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో వినుకొండప్రాంతం దినదినాభివృద్ధి చెందాలని,మంచినీటి సమస్య పరిష్కారం కావాలని కోరుకుంటున్నట్లు తెలిపా రు.ఏటా సమృద్ధి వానలతో రైతులకు మంచిపంటలు పండాలని,రైతుకూలీలు,కార్మికులు,అన్నివర్గాల ప్రజల సంతోషం కోసమే ఈ పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. నియోజక వర్గంలో అభివృద్ధి పనులు ప్రారంభించే ముందు లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు తీసుకోవడం జరిగిందని, ఆభగవంతుడితో పాటు ప్రజలు ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.నియోజకవర్గ అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఇవాళ్టి నుంచే వినుకొండలో ఎమ్మెల్యేగా తన బాధ్యతలను చేపట్టినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.

అనంతరం మాజీ ఎమ్మెల్యే మక్కెన మాట్లాడుతూ లక్ష్మీనరసింహ స్వామి ఆశీస్సులతో ఎమ్మెల్యే జీవీ ఆధ్వర్యంలో గతంలో తలపెట్టిన కార్యక్రమాలన్నీ ఇకనైనా నిర్విఘ్నంగా సాగాలని భగవంతుడిని కోరుకున్నట్లు తెలిపారు.రాష్ట్రానికి ఖ్యాతిని తెచ్చి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు నేతృత్వంలో ఈ నియోజకవర్గంలో అన్ని రకాల అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని అన్నారు. రైతులు, వ్యాపారులతో పాటు ప్రజలందరికీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు సంపూర్తిగా ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. త్వరలోనే ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులకు మరొక ఉన్నతమైన పదవి రావాలని దేవుడిని మనస్ఫూర్తిగా కోరుకుంటునానన్నారు.

## సమాజసేవే వాసవిక్లబ్ లక్ష్యం: దయాకర్



మాచర్ల మేజర్‌న్యూస్ఃవాసవి క్లబ్ సంవత్సరంలో ఒకరోజైనా సూర్యోదయం నుండి సూర్యుడు అస్తమించే వరకు పూర్తిగా సమాజ సేవలు చేయాలని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆఫీసర్ వేమా దయాకర్ పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ఆదివారం వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో స్థానిక ఆర్యవైశ్య వృద్ధాశ్రమంలో డాన్ డస్క్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దయాకర్, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎం చిరంజీవి హాజరై ప్రసంగిస్తూ సమాజసేవ కోసం ఉద్భవించిన క్లబ్ వాసవిక్లబ్ అని అన్నారు.ప్రతి సభ్యుడు సేవే పరమావధిగా పనిచేస్తూ నిరంతరం సమాజ సేవ చేయుటకు సిద్ధంగా ఉండాలని, అందుకు తగిన ప్రణాళికలు ఇంటర్నేషనల్ క్లబ్ నుండి వస్తాయని అన్నారు. రీజియన్ ఛైర్మన్ మేడం నాగేశ్వరరావు పర్యవేక్షణలో వృద్ధాశ్రమానికి 2000 లీటర్లసామర్థ్యం గల వాటర్ ట్యాంకు,కంటి చూపు లేని వారికి స్టిక్స్,నిరుపేద విద్యార్థినీ విద్యార్థులకు నోట్ పుస్తకములు, పెన్నులు,పెన్సిల్స్, ట్రాఫిక్ పోలీసులకు రేడియం జాకెట్లు, వీధి వ్యాపారులకు తోపుడు బండ్లు అందజేశారు.పేద విద్యార్థులకు రంగా చెన్నకేశవరావు నోటు పుస్తకములు పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు ఓరుగంటి చెన్నకేశవరావు, కార్యదర్శి పందిరి నరసింహారావు, ఉప కార్యదర్శి బచ్చు రాజ్ కుమార్, కోశాధికారి చుండూరు సత్యనారాయణ, వృద్ధాశ్రమ అధ్యక్షులు పోలిశెట్టి పిచ్చయ్య, ఆర్యవైశ్య మహిళ నేతలు పరిటాల ధనలక్ష్మి,మేడా వెంకటలక్ష్మి, రమాదేవి,నేరెళ్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకోవడం ప్రభుత్వం బాధ్యత





అప్రమత్తంగా వ్యవహరిస్తున్నాం.

తక్షణ కార్యాచరణ ప్రణాళికకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నాం.

డయేరియా బాధితులకు మెరుగైన వైద్యం అందిస్తున్నాం

వ్యక్తిగత శుభ్రత, పరిసరాల శుభ్రతపై అవగాహన కల్పిస్తున్నాం.

కాచి వడపోసిన నీటిని తాగాలని సూచిస్తున్నాం

గౌరవ రాష్ట్ర వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్య విద్యాశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

**జగ్గయ్యపేట, మేజర్ న్యూస్ :** రాష్ట్ర వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, వైద్య విద్యాశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదివారం స్థానిక ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్, మాజీ మంత్రి నెట్టెం రఘురాం, రాష్ట్ర వైద్య ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి.కృష్ణబాబు, కమిషనర్ డా. వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ డాక్టర్ పి.సంపత్ కుమార్, ఇతర అధికారులతో కలిసి జగ్గయ్యపేట ప్రాంతంలో పర్యటించారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న డయేరియా బాధితులకు భరోసా కల్పించారు. తాగునీటి సరఫరా వ్యవస్థలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ...

– ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకోవడం ప్రజాప్రభుత్వం బాధ్యత. అందుకే ప్రజాప్రతినిధులు, అధికారులు అందరం అప్రమత్తంగా ఉన్నాం. బాధితులకు మెరుగైన వైద్యం అందిస్తున్నాం.

– గౌరవ ఉప ముఖ్యమంత్రి డయేరియాపై ఇప్పటికే విస్తృతస్థాయి సమీక్ష నిర్వహించారు. తక్షణ కార్యాచరణకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకుంటున్నాం. దీర్ఘకాలిక ప్రణాళికపైనా దృష్టిసారించడం జరుగుతోంది.

– వర్షాలు ప్రారంభమైనప్పటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 23 గ్రామాల్లో 168 డయేరియా కేసులు నమోదయ్యాయి. కాకినాడ, గుంటూరుతో పాటు ఎన్టీఆర్ జిల్లాలోని జగ్గయ్యపేటలో కేసులు నమోదయ్యాయి.

– జగ్గయ్యపేటలో ఇప్పటివరకు 58 కేసులు నమోదయ్యాయి. 14 మంది డిశ్చార్జ్ కాగా మిగిలిన వారికి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

– డయేరియా బాధితులకు పూర్తిస్థాయిలో వైద్యం అందించడం జరుగుతోంది. ప్రధానంగా కేసుల నమోదుకు కలుషిత నీరు కారణంగా కనిపిస్తోంది. డిస్ట్రిబ్యూటరీ ఛానళ్లు శుభ్రం చేయకపోవడం, పైపులైన్ల లీకేజీలు వల్ల డ్రెయినేజీ వాటర్ కలవడం, 15వ ఆర్థిక సంఘం నిధుల మళ్లింపు వల్ల సరిగా పనులు జరక్కపోవడం తదితరాల వల్ల సమస్యలు ఎదురవుతున్నాయి. ఏళ్లుగా సరైన నిర్వహణం లేకపోవడం ప్రభావం ఈ రూపంలో కనిపిస్తోంది.

– ఏఎన్ఎం, ఆశాలతో డయేరియాపై అవగాహన కల్పిస్తున్నాం. ప్రజలు వ్యక్తిగతంగా, పరిసరాల పరిశుభ్రత పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరిస్తున్నాం. ప్రజలు బాగా మరిగించి వడపోసిన నీటిని తాగాలి.

– ప్రతి బుధవారం నీటి వనరుల వద్ద బయలాజికల్ పరీక్షలు నిర్వహిస్తున్నాం. 30 వేలకుపైగా నీటి వనరుల వద్ద నమూనాలను పరీక్షించగా 217 వనరులకు సంబంధించి కొద్దిమేర కలుషితం అయినట్లు గుర్తించాం.

– ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించడం ప్రభుత్వ ప్రాథమిక విధి. ఈ దిశగా ప్రజాప్రతినిధులు, అధికారులు అందరం కలిసి పనిచేస్తున్నాం. అప్రమత్తంగా ఉంటూ సరైన పర్యవేక్షణ, ప్రణాళికతో ముందడుగు వేస్తున్నాం.

# ఢిల్లీ నుంచి డయేరియా పేషంట్స్ పరిస్థితిపై ఎంపీ కేశినేని చిన్ని ఆరా





**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా లో డయేరియా బాధితుల సంఖ్య పెరుగుతుండటంతో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఆదివారం విజయవాడ జీజీహెచ్‌లో ఎలాంటి సదుపాయాలు, సౌకర్యాలు వున్నయో పరిశీలించాలని, తనకు ఓఎస్డీ గా నియమించుకున్న డాక్టర్ ఏ.వెంకటరత్నంకి, ఇతర కార్యాలయ సిబ్బందిని ఆదేశించారు. ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఆదేశాల మేరకు ఓఎస్డీతో తో పాటు ఇతర కార్యాలయ సిబ్బంది జీజీహెచ్ లోని డయేరియా షేషంట్స్ వున్న ప్రత్యేక వార్డ్ ను సందర్శించటం జరిగింది. అక్కడ మెడిసన్ హెచ్ఓడీ డాక్టర్ శ్రీనివాసరావు తో మాట్లాడి పేషంట్స్ కి అందుతున్న వైద్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ వార్డ్ లో ఏర్పాటు చేసిన 31 బెడ్స్ ను, 24 గంటలు పేషంట్స్ కి ఆక్సిజన్ అందుబాటులో వున్న ఏర్పాట్లు, డిఫిబ్రిలేటర్, కార్డియో, వైటల్ మానిటర్స్ ఏర్పాటు, సిద్దంగా వెంటిలెటర్స్ చూపించటం జరిగింది. ఇప్పటి వరకు నలుగురు పేషంట్స్ చనిపోగా వారిలో జగ్గయ్య పేట మండలంలోని గండ్రాయి గ్రామానికి చెందిన తురకా మంగ తాయారమ్మ (70) ఆసుపత్రికి తీసుకువచ్చే మార్గంలో చనిపోయిందని మెడిసన్ హెచ్.వో.డి డాక్టర్ శ్రీనివాసరావు తెలియ జేయటం జరిగింది. ఇక మిగిలిన ముగ్గురు





కూడా ఇన్ పేషంట్స్ గా చేరే సమయానికే కిడ్నీలు చెడిపోయి వుండటం, గుండె సంబంధిత సమస్యలు కారణంగా మృతి చెందినట్లు ఓఎస్డీ కి వివరించారు. అలాగే డయేరియా తో బాధపడుతూ ఇన్ పేషంట్స్ గా చికిత్స తీసుకుంటున్న వారితో ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఓఎస్డీ తో మాట్లాడి జరుగుతున్న వైద్యం గురించి తెలుసుకున్నారు. ఈ తొమ్మిది మందిలో ఇద్దరు ట్రావెలర్స్ వుండగా, జగ్గయ్యపేటకు చెందిన వారు ముగ్గురు, విజయవాడ కి చెందిన వారు నలుగురు వున్నట్లు మెడిసన్ హెచ్.వో.డి డాక్టర్ శ్రీనివాసరావు, ఓఎస్డీ కి చెప్పటం జరిగింది. అలాగే పరిస్థితుల్ని బట్టి అవసరమైతే అదనపు బెడ్స్ కూడా ఏర్పాటు చేసేందుకు సిద్దంగా వున్నట్లు తెలియజేశారు. ఈ వార్డ్ లో ఎప్పుడు 24 గంటలు ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ తో పాటు మరో ముగ్గురు డాక్టర్లు పేషంట్స్‌కి అందుబాటులో వుంటారని ఓఎస్డీ కి తెలియపర్చటం జరిగింది. ఎంపి ఓఎస్డీ పేషంట్స్ తో మాట్లాడిన వివరాలు, అక్కడ గమనించిన పరిస్థితులు, డాక్టర్స్‌తో మాట్లాడగా వారి చెప్పిన సమాచార వివరాలు ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాలకు హాజరైన ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) కి తెలియ పర్చారు. ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొనేందుకు సిద్దంగా వున్నట్లు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) కి చెప్పటం జరిగింది. ఈ సందర్భంగా ఎం.పి కేశినేని శివనాథ్ జీజీహెచ్ వైద్య బృందంతో పాటు సిబ్బంది అందరూ సిద్దంగా వుండాలని వో.ఎస్.డికి చెప్పటం జరిగింది. అలాగే ప్రజలు భయాందోళనలు చెందాల్సినవసరం లేదని, పరిస్థితులు చక్కబడే వరకు ప్రజలందరూ కాచి చల్లారిన నీరు తాగాలని ఎంపీ కేశినేని శివనాథ్ కోరారు.









## గన్నవరం ఎమ్మెల్యే వెంకటరావుకు హెచ్ఎంల అభినందన

**గన్నవరం, జూన్ 23, మేజర్ న్యూస్ :** గన్నవరం ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో విజయం సాధించి ప్రమాణస్వీకారం చేసిన యార్లగడ్డ వెంకటరావు ను ప్రధానోపాధ్యాయుల సంఘం నాయకులు అభినందించారు. ఆంధ్రప్రదేశ్ ప్రధానోపాధ్యాయ సంఘం కృష్ణా జిల్లా విభాగం గౌరవ అధ్యక్షులు కే.ఎస్. జగదీశ్వరరావు (గొల్లనపల్లి), అధ్యక్షులు వై.ఎస్.ఎన్ ప్రసాద్ ( తాడంకి ), కార్యదర్శి కే.విజయ్ (వేలేరు), సభ్యులు టీవీ.నాగేశ్వరరావు (బాపులపాడు), కే. కృష్ణమోహన్ (మల్లవల్లి), డి. ఝాన్సీ లక్ష్మి (గన్నవరం), కే. సుబ్రహ్మణ్యం (గొడవర్రు) తదితరులు విజయవాడలోని వెంకటరావు కార్యాలయంలో ఆయన్ని కలిసి శాలువాకప్పి, పుష్పగుచ్ఛము అందించి సత్కరించారు. విద్యారంగ అభివృద్ధికి తనవంతు సాయం అందిస్తానని ఏ అవసరం వచ్చినా నేరుగా తనను కలవాలని ఈ సందర్భంగా వెంకటరావు తెలిపారు. పాఠశాలల్లోని సమస్యలు, హెచ్ఎంల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## విదేశీ విద్యకు అంబేద్కర్ ఓవర్సీస్ పేరు పెట్టడం హర్షణీయం



**గన్నవరం, జూన్ 23, మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వంలో అంబేద్కర్ పేరు మార్చి దళితుల మనోభావాలు దెబ్బతీసిన పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారు. అంబేద్కర్‌పై ఉన్న గౌరవం చాటుకున్న చంద్రబాబుకి మాల మహానాడు తరుపున ధన్యవాదాలు తెలిపారు.

### పారిశుధ్యం, డ్రైనేజీలు, తాగునీటి సరఫరాపై

## ప్రత్యేక దృష్టిపెట్టండి



**వివిధ శాఖల అధికారులకు ఆదేశం**

**సమన్వయంతో డయేరియాను అదుపుచేద్దాం**

**ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

నందిగామ, జూన్ 23, మేజర్ న్యూస్:జిల్లాలో డయేరియా కేసులు విజృంభిస్తుండటంతో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ అప్రమత్తంగా ఉండాలని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశించారు. వార్డుల వారీగా ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు ఇంటింటి సర్వే చేసి పరిస్థితిని పరిశీలించాలన్నారు. తాగునీటి వనరులను బ్లీచింగ్ చేయటంతో పాటు గ్రామాల్లో పారిశుధ్య పనులను నిర్వహించాలని ఆదేశించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి, అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడం ద్వారా డయేరియాను సమర్థవంతంగా అడ్డుకోవచ్చున్నారు.వ్యక్తిగత పరిశుభ్రత, చేతుల శుభ్రతపై ప్రజలకు, చిన్నారులకు అవగాహన కల్పించాలని సూచించారు.

ఓవర్‌హెడ్ ట్యాంకు లను శుభ్రం చేయించడం, తాగునీటి పరీక్షలు చేయించడం ద్వారా తాగునీరు కలుషితం కాకుండా చూడాలన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎంపీ డీవోలు, మున్సిపల్ కమిషనర్లు పారిశుధ్య కార్యక్రమాలపై ప్రత్యేకంగా దృష్టిపెట్టాలన్నారు. వర్షపు నీరు నిలవకుండా చూడాలని, డ్రైనేజీ వ్యవస్థలు మెరుగుపరచాలని ఆదేశించారు. కలుషిత ఆహారం ముప్పు పైనా ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు. ఎక్కడైనా డయేరియా కేసులు నమోదైతే వారికి సరైన వైద్యం అందించాలని ఆదేశించారు.

## భోజనం ప్యాకెట్ల పంపిణీ

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** షిరిడి సాయి అన్నప్రసాద ఆధ్వర్యంలో వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు, నిరుపేదలకు, సాధువులకు భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఆదివారం చంద్ర జ్యూయలర్ వర్క్స్ అధినేత సాధు మాధవరావు తండ్రి పద్యాల సీతారామయ్య జ్ఞాపకార్థం 80 మందికి భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. గత 9 సంవత్సరాలుగా ప్రతి రోజు షిరిడి సాయి అన్న ప్రసాదం ఆధ్వర్యంలో వృద్ధులకు, వికలాంగులకు, సాధువులకు, నిరుపేదలకు భోజనం ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమం నిర్విఘ్నంగా చిట్టా ప్రసాద్ ఆధ్వర్యంలో కొనసాగుతుంది.

# ఎమ్మెల్యే మా సమస్యను పరిష్కరించండి

### 2,3 వార్డుల ప్రజలు వినతి




**పెడన, మేజర్ న్యూస్ :** పట్టణంలో గల రెండు మూడు వార్డులలో సర్వే నెంబర్ 594 /1 లో గల స్థలాలు సంబంధించిన క్రయ విక్రయాలు, రిజిస్ట్రేషన్లు చాలా సంవత్సరాల నుండి నిలిచిపోయాయి. దీనివల్ల ఆ రెండు వార్డుల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ రెండు వార్డులలో 594/1 సర్వే నెంబర్లలో ఉన్న స్థలం మొత్తం 31.72 ఎకరాల భూమి గాను అందులో 1. 27 ఎకరాల భూమి దేవాలయ భూమి ఉండాల్సి ఉంది. కానీ 594/1 సర్వే నెంబర్లు మొత్తం దేవాలయ భూమిగా ఉండటంతో ఆ ప్రాంతవాసులు క్రయవిక్రయాలు రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. దీంతో ఏం చేయాలో పాలుపోక స్థానికులు ఎవరిని కలవాలో తెలియక ఆందోళనలో ఉన్నారు. ఈ మొత్తం భూమిని దేవాలయ భూములుగా మార్చిన ఘనత రెవెన్యూ అధికారులు దేనిని వాపోతున్నారు. ఈ రెండో వార్డులలో సుమారు 150 మందికి పైగా రిజిస్ట్రేషన్లు నిలిచిపోయి పోయి ఉన్నాయి. ఇటు ప్రభుత్వానికి కూడా కోట్లలో ఆదాయానికి గండి పడింది. మొత్తం 31.72 ఎకరాలకు గాను 1. 27 ఎకరాల భూమి దేవాలయ భూమి తీసేయగా 30.45 ఎకరాల రిజిస్ట్రేషన్ యధావిధిగా చేయవచ్చని స్థానికులు చెబుతున్నారు. కానీ ఈ మొత్తం భూమి దేవాలయ భూమి అదే సర్వే నంబర్లు ఉండటంతో సబ్ రిజిస్ట్రేషన్ రిజిస్ట్రేషన్ చేయడం కుదరదని చెబుతున్నారని పేర్కొన్నారు. ఒకవేళ రిజిస్ట్రేషన్ చేయాలంటే కమిషనర్ ఆఫ్ ఎండోమెంట్ డిపార్ట్మెంట్ వారి వద్ద నుండి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తెచ్చుకోవాలని సబ్ రిజిస్టర్ అంటున్నారని తెలిపారు.దీనిపై కమిషనర్ ఆఫ్ ఎండోమెంట్ వారిని అడిగితే తమ ఆధీనంలో లేని భూమికి మేము ఎలా ఎన్ ఓ సి ఇస్తామని అనటం గమనార్హం. ఇది ఇలా ఉండగా ఆ ప్రాంత వాసుల్లో కొంతమంది తమ ఆస్తులు విక్రయించి తమ కుమార్తెల పెళ్లిళ్లు చేద్దామనుకుంటే రిజిస్ట్రేషన్ లో ఆగిపోవడం వల్ల తమ కుమార్తెల వివాహాలు కూడా వాయిదా వేసుకోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దీనిపై అప్పట్లో అధికారంలో ఉన్న వైసిపి స్థానిక మంత్రి జోగి రమేష్ దృష్టికి తీసుకువెళ్లిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చి నేటికి పరిష్కారం చేయలేదని స్థానికులు చెబుతున్నారు. రెండు వార్డులకు సంబంధించిన ఈ సమస్యను అలా వదిలేయడం పట్ల జోగిపై ఆ ప్రాంతవాసులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒక్క మంత్రి వద్దకే కాకుండా కలెక్టర్ల చుట్టూ ఎన్నో మార్లు తిరిగి వినతులు అర్పించామని ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కానీ రెవెన్యూ అధికారుల వద్ద ఉన్న అడంగళ్ళలో దేవాలయ భూమి 1.27 ఎకరాల మాత్రమే ఉందని రెవిన్యూ అధికారులు అంటున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు ఎండోమెంట్ భూమిని గుర్తించి మిగిలిన భూమిని రిజిస్ట్రేషన్ వెంటనే చేయాలనే స్థానికులు కోరుతున్నారు. వందల కుటుంబాలకి సంబంధించిన ఈ సమస్యను ఇప్పటికైనా టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# ఆక్రమణలు అడ్డుకోవాలని గన్నవరం ఎమ్మెల్యే ఆదేశం



**గన్నవరం, జూన్ 23, మేజర్ న్యూస్ :** గన్నవరం విమానాశ్రయం ఎదురుగా ఉన్న రూ. 100 కోట్ల విలువచేసే ప్రభుత్వభూమి ఆక్రమణలు అడ్డుకోవాలని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. విమానాశ్రయం ఎదురుగా ఉన్న 11ఎకరాల భూమిని 1936 వ సంవత్సరం జమీందారులు ప్రభుత్వానికి దానంగా ఇచ్చారు. దాన్లో కొంత భూమి జాతీయ రహదారి పోగా, గతంలోనే 30సెంట్లు లెప్రసీ కాలానికి కేటాయించగా, మరికొంత భూమిలో లెప్రసీ వైద్యశాల నిర్మించారు. నాలుగేళ్ల క్రితం ఈ భూమిని ఆక్రమించేందుకు ప్రజాప్రతినిధుల అండ తో కొందరు ప్రయత్నించగా బీజేపీ నాయకులు అడ్డుకున్నారు. దీంతో ఆక్రమణలు నిలిచిపోయాయి. ఎన్నికల కౌంటింగ్ పూర్తయిన రెండవరోజు నుంచి సదరు భూమిలో విజయవాడ కు చెందిన కొందరు నిర్మాణాలు మొదలెట్టారు. ప్రభుత్వభూమిలో నిర్మాణాలు అడ్డుకోవల్సిన రెవెన్యూ అధికారులు ప్రేక్షకపాత్ర పోషించారు. ఈ విషయంపై స్థానికులు రెవెన్యూ అధికారులకు లిఖితపూర్వక ఫిర్యాదు చేసినా స్పందనలేకపోవటంతో పాత్రికేయులు సమస్యను ఎమ్మెల్యే యార్లగడ్డ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన గన్నవరం తహసీల్దార్ కు ఫోన్ చేసి ఆక్రమణలను అడ్డుకుని, నిర్మాణ పనులు ఆపాలని ఆదేశించారు. ఈభూమికి సంబంధించిన రికార్డులన్నీ వెతికి తీయాలని ప్రభుత్వభూములు అన్యాక్రాంతం కుండా చూడాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. వెంటనే స్పందించిన తహసీల్దార్ ఆదివారం నిర్మాణపనులు నిలిపివేయించాలని కేసరపల్లి విఆర్వోకు ఆదేశించగా విఆర్వో నిర్మాణాలను నిలిపి వేయించారు. కాగా గత ప్రభుత్వంలో రెవెన్యూ ఉన్నతాధికారుల ద్వారా సదరు భూమికి సంబంధించి రికార్డులు టాంపరింగ్ చేసినట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. ఈభూమి విషయంలో సీఐడీ తో పూర్తి స్థాయిలో విచారణ జరిపి వాస్తవాలు వెలికి తీయటంతోపాటు ఆక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాల్సి ఉంది. గన్నవరం తహసీల్దార్ పవన్ ను వివరణ కోరగా ఎమ్మెల్యే వెంకట్రావ్ ఆదేశాల మేరకు సదరు భూమిలో నిర్మాణ పనులు నిలిపి వేయించామని ప్రభుత్వ రికార్డులు పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామన్నారు.

## నాచుగుంట సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా...మండలి

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** నాగాయలంక మండలంలోని నాచుగుంట సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆదివారం నాగాయలంక మండలి పరిధిలోని నాచుగుంట గ్రామ సర్పంచ్ సైకం నాగబాబు ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు, గ్రామస్థులు మండలి బుద్ధప్రసాద్ స్వగృహంలో మండలి తనయుడు వెంకట్రామ్‌ని ఆత్మీయంగా కలిసి పూల మాలలతో ఘనంగా సత్కరించారు. గత నెలలో జరిగిన ఎన్నికల్లో అత్యధిక మేజారిటీతో అద్భుత విజయం అందుకున్న సందర్భంగా బుద్ధప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ గ్రామ సమస్యలపై చర్చించి ఎదురుమొండి– నాచుగుంట రహదారి నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. రొయ్యల చెరువులు దిగువన ఉన్న 300 ఎకరాల మాగాణి భూముల రైతులు ఎదుర్కొంటున్న ఉప్పు నీటి ముప్పు సమస్య పరిష్కారంపై చర్చించారు. సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి శక్తి వంచన లేకుండా చేస్తానని బుద్ధప్రసాద్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సైకం దేవదాసు, సైకం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర రాజకీయాల్లో రోశయ్య స్థానం సుస్థిరం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రాష్ట్ర రాజకీయాల్లో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య స్థానం సుస్థిరం అని అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఆదివారం పోలీస్ స్టేషన్, ఫైర్ స్టేషన్ సమీపంలో గల పొట్టి శ్రీరాములు, గాంధీజీ విగ్రహాల పక్కన ఆర్యవైశ్య సంఘాల ఆద్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన కొణిజేటి రోశయ్య విగ్రహాన్ని బుద్ధప్రసాద్ ముఖ్య అతిధిగా విచ్చేసి ఆవిష్కరించి మాట్లాడారు. కొణిజేటి రోశయ్య స్వయం కృషితో ఉన్నత స్ధాయికి చేరుకుని రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చక్కబెట్టిన గొప్ప ఆర్థిక మంత్రిగా పేరొందారన్నారు. 16 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టి, రాష్ట్ర ఆర్థిక మంత్రిగా ఏనాడు ఓవర్ డ్రాఫ్ట్‌కు వెళ్ళని ఏకైక నాయకుడు రోశయ్య అన్నారు. అధికార పక్షంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్నా, ఉత్తమ పార్లమెంట్రియన్‌గా కొణిజేటి రోశయ్య మంచి గుర్తింపు పొందారని, ఆయన జీవితం నూతన శాసనసభ్యులకు ఆధ్యయన గ్రంధం అన్నారు. రాష్ట్రంలో కొణిజేటి రోశయ్య స్మృతి చిహ్నం ఏర్పాటు చేస్తామన్నారు. ఏనాడు అప్పులు చేయకుండా ఆర్థిక శాఖ నడిపిన రోశయ్య సూర్ఫితో నేటి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నుండి బయటకు తేవాలన్నారు. శాసన సభకు ప్రామాణికం రోశయ్య అని, స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రధాన పాత్ర పోషించింది. ఆర్యవైశ్యులు, బ్రహ్మణులేనని ఆంధ్ర రాష్ట్ర ఆవతరణకు అమరజీవి పొట్టి శ్రీరాముల పాత్ర ఎంతో కీలకమైనదని, అనంతరం జరిగిన పరిణామాలతో ఆర్యవైశ్యులు, బ్రాహ్మణులు కనుమరుగవుతున్నారని వారికి చట్టసభల్లో స్థానం కల్పించి వారికి పెద్ద పీట వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. విగ్రహ నిర్వాహణ కమిటీ కన్వీనర్ ఘంటశాల రాజమోహన్‌రావు(కన్నయ్య) అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, ఆది కవి నన్నయ్య యునివర్సిటి మాజీ వైస్ చాన్స్‌లర్ ముత్యాల నాయుడు, రోశయ్య వ్యక్తిగత కార్యదర్శి, ఉమారెడ్డి రామారావు, జిల్లా ఆర్యవైశ్య నాయకుడు వెంట్రప్రగడ వీరాంజనేయులు, నియోజకవర్గంలోని ఆర్యవైశ్య సంఘాల అధ్యక్షులు, ఆర్యవైశ్య మహిళా సంఘ నాయకులు దింటకుర్తి గోపి, జల్లూరి రమాకుమారి, అద్దెపల్లి సాయి కుమారి, దింటకుర్తిజ్యోతి తదితర ఆరు మండలాల్లోని ఆర్యవైశ్య నాయకులు పాల్గోని మండలి బుద్ధప్రసాద్‌ను దుసాలువా,పూలమాలలతో ఘనంగా సత్కరించారు. అనంతరం 800 మందికి అన్నసంతర్పణ నిర్వహించారు.



# అంగన్వాడీలు ప్రీ పై మరి స్కూల్లో గ్రాడ్యుయేషన్



**చందర్లపాడు, జూన్ 23, మేజర్ న్యూస్:** మండలం లోని కొడవటికల్లు గ్రామంలో అంగనవాడి గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. నందిగామ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో చందర్లపాడు మండలం, కొడవటికల్లు గ్రామంలో అంగనవాడిలు ప్రీ ప్రై మరి స్కూల్లో గ్రాడ్యుయేషన్ వేడుకలు జరిపించారు. సిడిపిఓ భాగ్య రేణుక ఆధ్వర్యంలో నిర్వహించారు శనివారం కొడవటికల్లు గ్రామంలో అంగనవాడి సెంటర్లో విద్యార్థినీ విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శ్రీలత, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్, లబ్ధిదారులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## ఘనంగా జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



**ఇబ్రహీంపట్నం, జూన్ 23, మేజర్ న్యూస్ :** ఇబ్రహింపట్నం లో జనసంఘ్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా(బలిదాన్ దివస్) ఇబ్రహీంపట్నం అర్బన్ మండల అధ్యక్షులు చల్లా ఆంజనేయులు అధ్యక్షతన జిల్లా సెక్రటరీ హరీశ్ వ్యాస్, రాష్ట్ర బీజేపీ సోషల్ మీడియా మెంబర్, ఇబ్రహీం పట్నం మండల ఇన్చార్జి మారాసు కృష్ణమోహన్ పాల్గొని శ్యామ ప్రసాద్ ముఖర్జీ కి ఘనంగా నివాళులర్పించారు. అయన యొక్క పోరాట స్ఫూర్తిని గుర్తుచేసుకొన్నారు. ఒకే దేశం ఒకే జెండా ఉండాలని, దేశం మొత్తం ఒకే రాజ్యాగం అమలులో ఉండాలని, జమ్మూ కాశ్మీర్‌లో 370. ఆర్టికల్ నూ రద్దు చేయాలి అని, ఆకాండ భారతావని ఏర్పాటు చేయాలని, అభివృధి ఫలాలు దేశంలోని చిట్ట చివరి వ్యక్తి వరకు అందాలని, నెహ్రు మంత్రి వర్గం లో ఉండి కూడా 370 ఆర్టికల్ ను వ్యతిరేకించి మంత్రి పదవికి రాజీనామా చేసి జమ్మూ కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసి తన ప్రాణాలను దేశం కోసం ధర్మం కోసం విడిచిపెట్టిన ఏకైక దేశభక్తుడు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ కనుక ఈ రోజు బలిదాన్ దివస్ గా మనము జరుపుకొవటం జరిగింది. ఈ కార్యక్రమంలో గొల్లపూడి మండల అధ్యక్షులు తుమ్మల శ్రీకుమార్, ప్రధానకార్యదర్శి తిరుపతినాయుడు, కాటమనేని చింటు, ఏపీ రంగారావు, హనుమాన్ నగర్ అర్ఎస్ఎస్ రాజేంద్రప్రసాద్, రవికృష్ణ, కాశీ విశ్వనాథ్, యశ్వంత్, మెడంకి పండు, వెంకటేశ్వరావు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



## కలిమిశ్రీకి అందే మల్లికార్జునరావు - ఆదిలక్ష్మి స్మారక సాంస్కృతిక సేవా పురస్కారం ప్రదానం

**విజయవాడ మేజర్ న్యూస్ :** చీరాల సీనియర్ సిటి జన్స్ అసోసియేషన్ హాలులో సహజ సాహితి సాహిత్య సాంస్కృతిక సేవాసంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం నిర్వహించిన సాహిత్య కార్యక్రమంలో విజయవాడకు చెందిన నవమల్లెతీగ మాసపత్రిక సంపాదకుడు కలిమిశ్రీ దంపతులకు అందే మల్లికార్జునరావు – ఆదిలక్ష్మి స్మారక సాంస్కృతిక సేవా పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు బండ్ల తారకేష్, వడలి రాధాకృష్ణ, చిత్రాడి కిషోర్‌కుమార్, మంత్రి కృష్ణమోహన్, చీరాల పురప్రముఖులు అందె మురళీ వరప్రసాద్, కట్టారాజ్ వినయ్ కుమార్, సింహాద్రి యలమందారెడ్డి, బూసం ఉమా మహేశ్వరరావు, లేళ్ళ కృష్ణమూరి పాల్గొన్నారు.



## దుర్గమ్మ ఆగ్రహంతో వైసీపీకి అధికారం దూరం

**రాష్ట్రంలో రాక్షసుడి రాక్షస పాలన పోయి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది : ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య లేఖ**



**నందిగామ, జూన్ 23, మేజర్ న్యూస్:**గత ఐదేళ్ళలో పేరుకు ప్రజాపాలన.. కానీ చేసింది మాత్రం ప్రజల సొమ్మును దోచుకోవడం.. అని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. ఆదివారం నందిగామ పట్టణం 16వ వార్డులో శ్రీ కనకదుర్గమ్మ తల్లి బోనాల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. దుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, వైసీపీ పార్టీ అవసరాల కోసం ప్రభుత్వ భూములను చవకగా కొట్టేసి.. నిబంధనలు పాటించకుండా పార్టీ కార్యాలయాలను నిర్మాణం చేయడం.. ఇది గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ప్రజాపాలన మాటున జరిగిందని మండిపడ్డారు. దుర్గమ్మ ఆగ్రహంతో వైసీపీకి అధికారం దూరమై, రాష్ట్రంలో రాక్షసుడి రాక్షస పాలన పోయి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, పట్టణ పార్టీ నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్



**నందిగామ, జూన్ 23, మేజర్ న్యూస్:** భారతీయ జన సంఘం వ్యవస్థాపకులు శ్యామాప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ నందిగామ బిజెపి కార్యాలయంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు పులిపాటి లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య మాట్లాడుతూ ఈ దేశంలో కాంగ్రెస్ స్వాతంత్రం తెచ్చామనే ముసుగులో జమ్మూ కాశ్మీర్‌కి స్వతంత్ర ప్రతిపత్తి కల్పించి ఈ దేశాన్ని మరొకసారి చీల్చడానికి కుట్ర పన్నితే ఆరోజు నెహ్రూ మంత్రివర్గంలో మంత్రిగా ఉన్నటువంటి శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ మంత్రి పదవికి రాజీనామా చేసి నెహ్రూ సంతృప్తికరణ విధానాలను ఎండగట్టి జమ్ము కాశ్మీర్ కి ఎటువంటి వీసా పాస్పోర్ట్ అవసరం లేదని శ్రీనగర్ వెళ్లి అక్కడ అరెస్టై జమ్మూ కాశ్మీర్ భారత్ లోనే అంతర్భాగమని నినా దించి జైలులోనే తన తుది శ్వాస విడవటం బాధాకరమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కేదార్నాథ్ శర్మ కిసాన్ జిల్లా అధ్యక్షులు కొత్త సాంబశివరావు. కో కన్వీనర్ చిరుమామిళ్ళ శ్రీనివాసరావు ముక్కుపాటి నరసింహారావ్ బుర్ర వెంకట్రావు. మునగంటి కామేశ్వరరావు. వాచస్పతి. మురుమూరి శివ, చిక్కు ళ్ళ తిరు పతి రావు, కోట వెంకట్రావు,పబ్బతి ప్రసాద్, అన్నవరపు రమణ.జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి దా మకృష్ణకుమారి, స్వామి, పులిపాటి సత్యనారాయణ, బాదర్ల ఆంజనేయులు. కేతేపల్లి ప్రసాదు పాల్గొన్నారు

## 24వ తేదీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ప్రారంభం

**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఈనెల 24వ తేదీ సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (మీకోసం) (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్, మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## వీఎంసీలో నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ప్రజల సమస్యలను పరిష్కరించేదుకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ( పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రసల్ సిస్టం ) నేటి ( జూన్ 24, 2024 సోమవారం) నుండి ప్రతి సోమవారం ఉదయం 10 గంటలకు విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన, జోనల్ కార్యాలయాల్లో నిర్వహించనున్నారు. కావున ప్రజలందరూ తమ తమ ఫిర్యాదులను విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన, జోనల్ కార్యాలయాల్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో విన్నవించుకోవాల్సిం దిగా విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

## 24వ తేదీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ప్రారంభం

**ఇన్చార్జ్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్**

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ఈనెల 24వ తేదీ సోమవారం కలెక్టరేట్ పింగలి వెంకయ్య సమావేశ మందిరంలో ఉదయం 10 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని ఇన్చార్జి కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని డివిజన్,మండల కేంద్రాల్లో, మునిసిపల్ కార్యాలయాలలో ప్రజా ఫిర్యాదుల వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఇన్చార్జి కలెక్టర్ సంపత్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## బీజేపీ కార్యాలయంలో ఘనంగా బలిదాన్ దివస్




**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** బలిదాన్ దివస్" కార్యక్రమాన్ని రామానాయుడుపేటలోని బిజెపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వక్తలు ధూళిపాళ శ్రీరామచంద్రమూర్తి పంతం, గజేంద్ర, అయోధ్య రాము మాట్లాడుతూ డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ చిన్న వయసులోనే కలకత్తా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా, ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఎంపీగా ఎన్నికై జాతీయ రాజకీయాలలో ప్రవేశించి, నెహ్రూ మంత్రివర్గంలో పరిశ్రమల శాఖ మంత్రిగా పనిచేశారు. అయితే నెహ్రూ అనుసరించిన సంతుష్టి విధానాల వల్ల, నెహ్రూ లియాంఖత్ ఒప్పందంలో పాకిస్థాన్లోని హిందువుల రక్షణ విషయం లేకపోవడం, జమ్మూ కాశ్మీర్లో 370 అధికరణం ఏర్పాటు చేయడం పట్ల విభేదించి, కాంగ్రెస్ కు రాజీనామా చేసి 1951 లో భారతీయ జన సంఘం స్థాపించడం జరిగింది. ఒకే దేశంలో ఇద్దరు ప్రధానులు రెండు జెండాలు రెండు చట్టాలు ఏ ఉండటం దేశ రాజ్యాంగ వ్యతిరేకమైనదని దేశవ్యాప్త ఉద్యమం చేపట్టారు. 1953 లో పాదయాత్రతో జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోనికి ప్రవేశించగా కాశ్మీర్ ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లా ప్రభుత్వం డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీని అరెస్టు చేసి ఖైదీ చేయడం జరిగింది. ప్రధాని నెహ్రూ షేక్ అబ్దుల్లా కుట్రతో డాక్టర్ ముఖర్జీ జైల్లో బలిదానం కావడం జరిగింది. 2014లో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం, 2019 జమ్మూ కాశ్మీర్ ప్రత్యేక అధికరణం 370 ఆర్టికల్ రద్దు చేసి భారత దేశంలో ఒక రాష్ట్రంగా విలీనం చేయడం జరిగింది. ఆ విధంగా డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ కోరికను నెరవేర్చి వారి ఆత్మకు శాంతి కలిగించారని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వై వి ఆర్ పాండురంగారావు, తోట రంగనాథ్, గంట సతీష్,కె.వి.రామారావు, వి. రమణ, తిరుమలశెట్టి శంకర్ ప్రొఫెసర్ కనకారావు, కూనపరెడ్డి శ్రీనివాస్, సిహెచ్ మల్లేశ్వరరావు, బాకి విజయ్, జుజ్జూరి ప్రసాద్, బొమ్మిడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రామోజీరావు సంస్మరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించుటకు పక్కా ఏర్పాట్లు





**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** రామోజీరావు సంస్మరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించుటకు పక్కాగా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అధికారులను ఆదేశించారు. ఈనెల 27వ తేదీ రాష్ట్ర ప్రభుత్వం రామోజీరావు సంస్మరణ కార్యక్రమం పెనమలూరు మండలంలో తాడిగడప-ఎనికెపాడు 100 అడుగుల రోడ్డులో చైతన్య మహిళా జూనియర్ కళాశాల ఎదుట గల ఖాళీ స్థలంలో ప్రధాన కార్యక్రమం నిర్వహించుటకు చేయవలసిన ఏర్పాట్లపై మంత్రి వివిధ శాఖల రాష్ట్ర ఉన్నతాధికారులతో ఆదివారం మంత్రి క్యాంపు కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. సి ఆర్ డి ఏ కమిషనర్ కాటంనేని భాస్కర్, కృష్ణ, ఎన్టీఆర్ జిల్లాల కలెక్టర్లు డీకే బాలాజీ, ఢిల్లీ రావు, కృష్ణ ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి, కృష్ణ జిల్లాలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ స్వర్గీయ రామోజీరావు జీవిత విశేషాలు, పత్రికా రంగానికి చేసిన సేవలపై ప్రత్యేక ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడంతో పాటు షార్ట్ ఫిలిం ప్రదర్శన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. మంత్రులు, వివిఐపి లకు చైతన్య మహిళా జూనియర్ కళాశాల ఆవరణ, నాన్ విఐపి లకు, సాధారణ ప్రజానీకానికి వి ఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలలో పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయాలన్నారు. శానిటేషన్ తాగునీటి సరఫరా విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైన లైటింగ్ నిరంతర విద్యుత్ సరఫరా పవర్ బ్యాక్అప్ ఏర్పాటు చేయాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమానికి విచ్చేస్తున్నందున గ్రీన్ రూమ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రధాన వెన్యూ ప్రదేశంలో డయాస్, బ్యారికేడింగ్ ఆర్ అండ్ బి అధికారులు ఏర్పాటు చేయాలని, ప్రధాన వెన్యూ రహదారులు మరమ్మత్తులు చేయాలన్నారు. వివిఐపీలకు, పబ్లిక్కు గ్యాలరీలు ఏర్పాటుచేసి ప్రతి గ్యాలరీకి ఇన్చార్జి లను నియమించాలన్నారు. ట్రాఫిక్ జామ్ కాకుండా ప్రధాన వెన్యూ కు వచ్చే మార్గాలలో తగిన ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం పార్కింగ్ ప్రదేశాలను మంత్రి పెనమలూరు శాసనసభ్యులు బోడె ప్రసాద్, ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించి పలు సూచనలు చేశారు. సి ఆర్ డి ఏ అదనపు కమిషనర్ అలీం బాష, సమాచార శాఖ అదనపు డైరెక్టర్ ఎల్ స్వర్ణలత, జాయింట్ డైరెక్టర్లు కిరణ్ కుమార్, కస్తూరి, సి ఈ మధుసూదన్, ప్రోటోకాల్ అదనపు డైరెక్టర్ వాణి, కృష్ణాజిల్లాలో వివిధ శాఖల అధికారులు, ఉయ్యూరు ఆర్డీఓ డి రాజు తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ పూర్వ విద్యార్థులంతా ఆదివారం సందడి చేశారు. స్థానిక నిజాంపేట గోపాలరావు ప్రాథమికోన్నత పాఠశాలలో 1985 86 సంవత్సరం 7వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఈశ్వర్ రెసిడెన్సి లో సమావేశమయ్యారు. తమ చిన్ననాటి స్మృతులు నెమరు వేసుకున్నారు. అప్పట్లో ఉపాధ్యాయుల పట్ల అంకితభావంతో శ్రద్ధతో, భయభక్తులతో విద్యార్థులు మసులుకునేవారని పూర్వ విద్యార్థులు తమ స్మృతులను గుర్తుతెచ్చుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ సుబ్బారావు ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొరిపర్తి సత్య నారాయణ పర్యవేక్షణలో పాఠశాల ఎంతో క్రమశిక్షణతో బాధ్యతాయుతంగా నిర్వర్తించి విద్యార్థుల ఉన్నతికి పాటుపడాలని ఉపాధ్యాయులు కూడా అంకితభావంతో పని చేయడం వల్ల తాము నేడు ఉన్నత స్థితిలో ఉన్నామని ఆనాటి విద్యార్థులు గత స్మృతులు ముచ్చటించుకున్నారు. కపటం లేని ప్రేమ, అభిమానం, ఆత్మీయత, అనురాగాల మేళవింపుతో పూర్వ విద్యార్థులంతా ఒకే చోట చేరి సందడి చేశారు. కొంతమంది పూర్వ విద్యార్థులు చిన్నప్పటి అల్లర్లు, స్మృతులు తలుచుకొని ఆనాటి ముచ్చట్లను గుర్తుతెచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ప్రసాద్,సుబ్రహ్మణ్యం, రాధాకృష్ణ, పూర్వ విద్యార్థినులు లావణ్య, లాలిత్య, మల్లిక,మాధురి,కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.తదుపరి పూర్వ విద్యార్థులంతా పదండి ముందుకు రుచికరమైన విందుకు అంటూ విందుని ఆస్వాదించి, గత స్మృతులు మూటగట్టుకొని, వారి వారి గమ్యస్థానాలకు చేరారు.

## డంపింగ్ యార్డులను సందర్శించిన కార్పొరేటర్లు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నంలో మంత్రి కొల్లు రవీంద్ర ఆదేశానుసారం టీడీపీ - జనసేన కార్పొరేటర్లు డంపింగ్ యార్డ్ ని సందర్శించి డివిజన్ నుంచి డోర్ టు డోర్ కలెక్ట్ చేసుకున్న చెత్త క్లాప్ వాన్స్ అన్లోడింగ్ చేసేటప్పుడు డంపింగ్ యార్డ్ లో ఎంత ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయో చూసి పలు సూచనలు చేయడం జరిగింది. చుట్టుపక్కల వాళ్ళు అక్కడ పడుతున్న ఇబ్బందులు గుర్తించి వాటిని మంత్రి కొల్లురవీంద్ర దృష్టికి తీసుకెళ్తామని టీడీపీ కార్పొరేటర్ మరకని సమతా కీర్తి, రాళ్లకొట్టు రాము, దింటకుర్తి సుధాకర్బా, అన్నం ఆనంద్, అనిత, జనసేన నాయకులు చెప్పటం జరిగింది.



## బ్రాహ్మణులకు సముచిత స్థానం కల్పించండి

**నందిగామ జూన్ 23 మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో శనివారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నేతృత్వంలో రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన జగ్గయ్యపేట, నందిగామ మహిళ నేతలు రాచూరి విజయలక్ష్మి, కల్పన నందిరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం కొరకు అన్ని నియోజకవర్గాలలోని బ్రాహ్మణులమం దరము కృషి చేశామనీ బ్రాహ్మణ నాయకులు తెలిపారు. రానున్న కాలంలో రాష్ట్రవ్యాప్తంగా బ్రాహ్మణులకు పార్టీలోను, ప్రభుత్వంలోనూ సముచిత స్థానం కల్పించమని వారు ముఖ్యమంత్రిని కోరారు.

## తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా దాస్



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షునిగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, చల్లపల్లి నారాయణ రావునగర్ పాఠశాల ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం కైతేపల్లి దాస్ ఎన్నికయ్యారు. మంగళగిరి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో జరిగిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 18 సంవత్సరాల క్రితం తెలుగుదేశం పార్టీకి అనుబంధంగా ఏర్పడిన తెలుగునాడు ఉపాధ్యాయ సంఘానికి కైతేపల్లి దాస్ వ్యవస్థాపక కార్యదర్శిగా, కృష్ణాజిల్లా అధ్యక్షునిగా 12 సంవత్సరాలు పనిచేశారు. ఈ సందర్భంగా దాస్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులకు.. ప్రభుత్వానికి అనుసంధానంగా పనిచేస్తూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తానని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు మన్నెం శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి రామిశెట్టి వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# క్రీడా మైదానం అభివృద్ధికి దాతలు సహకారం అందించాలి



**వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కేవీఆర్‌కిషోర్**

**గన్నవరం, జూన్ 23, మేజర్ న్యూస్ :** గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణం వాకర్స్ అసోసియేషన్ తొలి కార్యవర్గ సమావేశం ఆదివారం సాయింత్రం అధ్యక్షులు కే. వి.ఆర్. కిషోర్ అధ్యక్షతన జరిగింది. షుమారు నాలుగున్నర లక్షల రూపాయల కిషోర్ సొంత నిధులు వెచ్చించి క్రీడా మైదానం అభివృద్ధికి కృషి చేశారు. క్రీడా మైదానంలో మరింత అభివృద్ధికి ట్రాక్ నూతనంగా ఏర్పాటు, ఓపెన్ జిమ్ కు రక్షణ వలయం, ప్లాట్ ఫారం ఏర్పాటుకు దాతల సహకారం కే.వి.ఆర్ కిషోర్ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమం లో గౌరవ అధ్యక్షులు టి. యస్ ఆర్. కే ప్రసాద్, యమ్. డి గౌసాని, తిరివీధి వెంకయ్య, కొల్లి సత్య జగదీశ్వరరావు, ముక్కామల సుబ్బారావు, కే యన్ బాబూరావు, నిడమర్తి నాగేశ్వరావు, జలసూత్రం రాం మోహన్, కార్యదర్శి డాక్టర్ లోయ సురేంద్ర, కోశాధికారి బొకినాల కోటేశ్వరావు, చిల్లపల్లి శ్రీనివాసరావు, కార్యనిర్వాహక కార్యదర్శి ధనియాల నాగరాజు తదితరులు హాజరైనారు. క్రీడా మైదానం అభివృద్ధికి టి యస్ ఆర్ కే ప్రసాద్ 25 వేలు, తిరివీధి వెంకయ్య 10 వేల రూపాయలు విరాళం గా అందజేశారు. అలాగే షేక్ సైపుద్దీన్ 10వేలు, వెలివెంటి శివాజి 10వేలు, సగ్గుర్తి శ్రీనివాసరావు 5 వేలు, జున్ను నారాయణరావు 5 వేలు, ముక్కామల సుబ్బారావు 5 వేలు, పి.యస్.యస్.యన్. శ్రీనివాస్ 5 వేలు, వీరంకి శ్రీనివాసరావు 5 వేలు, బి బ్రాహ్మ రెడ్డి 5 వేలు, లక్ష్మీ నారాయణ 5 వేలు, వాలీబాల్ క్రీడాకారులు 5 వేలు, ధనలక్ష్మీ ల్యాబ్ ప్రసాద్ 5 వేలరూపాయలు, ఎలీషా (డిపార్ట్మెంట్ అఫ్ మెకానికల్ హెడ్ పాలిటెక్నిక్ కాలేజ్) 5 వేలు విరాళం గా అందజేశారు. దాతలకు కిషోర్ ధన్యవాదములు తెలిపారు.

# 28 నుంచి ఉచిత కంటిపొర చికిత్స శిబిరం





ఈనెల 28వ తేదీ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు వైద్య పరీక్షలు నిర్వహి స్తారని తెలిపారు. కంటిపొర శస్త్ర చికి త్స అవస రమైన రోగులకు జులై రెం డవ తేదీన అత్యా ధునిక ఐ సర్జికల్ యూనిట్ మొబైల్ వాహనంలో శస్త్ర చికిత్స నిర్వ హిం చడం జరుగుతుం

**మొవ్వ మేజర్ న్యూస్:** శంకర నేత్రాలయం కంటి వైద్యశాల, నటరాజ నాట్యంజలి సంయుక్త ఆధ్వర్యంలో పెద్దముత్తేవి కృష్ణాశ్రమం వారి సహ కారంతో మండల పరిధిలోని కూచిపూడి లో గల ఎస్ఎస్ఎల్ కన్వెన్షన్ సెం టర్‌లో ఈనెల 28వ తేదీ నుంచి జూలై 6 వ తేదీ వరకు ఉచిత కంటిపొర చికిత్స శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గద్ద మణుగు శివ, గద్ద మణుగు శ్రీనివాసులు తెలిపారు. కీర్తిశేషులు గద్ద మణుగు శ్రీరామమూర్తి శత జయంతి సందర్భంగా ఈ కంటి చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దని తెలిపారు. శస్త్ర చికిత్స అయినా రెండు గంటల తర్వాత స్వగ్రామాలకు వెళ్ళవచ్చు అని తెలిపారు. కంటి రోగులకు ఐఒఎల్ కంటి అద్దాలతో పాటు ఉచిత మందులను అందించినట్లు తెలిపారు.

ఈ అవకాశాన్ని కూచిపూడి పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగపరచుకోవాలని శివ, శ్రీనివాసులు తెలిపారు. పూర్తి సమాచారం కొరకు 99 85532417, 9885888615, 9492879007 సెల్ నంబర్లకు ఫోన్ చేసి సమాచారం తెలుసుకోవచ్చని తెలిపారు.



## అనాథలు, నిరాశ్రయులకు అన్నదానం

**చందర్లపాడు,జూన్ 23, మేజర్ న్యూస్ :** అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పదని మార్కపూడి కోటేశ్వరరావు పేర్కొన్నారు.చందర్లపాడు మం డలం కోనాయపాలెం గ్రామంలోని మార్కపూడి కోటేశ్వరరావు, రత్నకుమారి దంపతులు 10వ వివాహ వార్షికోత్సవం వేడుక ఘనంగా నిర్వ హించారు. నందిగామ పట్టణంలోని ఆదివారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం, కొత్త బస్టాండ్, గాంధీ సెంటర్ పరిసర ప్రాంతాల్లో ఆకలితో ఉన్న అనాథలు, అభాగ్యులు, నిరాశ్రయులకు భోజనం పొట్లాలు,మంచినీటి బాటిల్లను అందజేశారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ నిరుపేదలకు ఒక పూట కడుపు నింపటం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు.ప్రతి ఒక్కరు మంచి మనసుతో ఆలోచించి అనాథలకు, నిరాశ్రయులకు, అభా గ్యులకు తగిన విధంగా సాయం చేయాలని కోటేశ్వరరావు కోరారు. అనం తరం కోటేశ్వరరావు, రత్నకుమారి దంపతులకు నిరుపేదలు వివాహ వార్షికోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.

## యువకుడు అమెరికాలో దారుణ హత్యకు గురైన సంఘటనపై బాపట్ల లోక్ సభ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతి



**బాపట్ల, మేజర్ న్యూస్ :** బాపట్ల నియోజ కవర్గం కర్లపాలెం మండలం యాజలి గ్రామ యువకుడు దాసరి గోపికృష్ణ అమెరికాలో దారుణ హత్యకు గురైన సంఘటనపై బాపట్ల లోక్ సభ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్ తీవ్ర దిగ్భ్రాంతి వ్య క్తం చేశారు. ఇది అత్యంత పాశవిక చర్య గా పేర్కొన్నారు. అలాగే గోపికృష్ణ కుటుం బానికి తెలుగుదేశం పార్టీ కొండంత అం డగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ము ఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జరిగిన సంఘటనపై తీవ్రస్థాయిలో స్పందించారని, అలాగే ఆ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని తెల్పిన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆ కు టుంబానికి అవసరమైన సహాయ సహకారాన్ని అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, గోపికృష్ణ భౌతిక కాయాన్ని వీలైనంత తొంద రగా స్వ స్థలానికి రప్పించే క్రమంలో ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపా రు. కర్లపాలెం మండలం యాజలి గ్రామానికి చెందిన దాసరి గోపికృష్ణ బతుకు తెరువు కోసం అమెరికాకు వెళ్లి అక్కడ అత్యంత దారుణంగా హత్యకు గురికా వడం తనను ఎంతగానో కలచి వేసిందని కృష్ణ ప్రసాద్ తెలిపారు. కుమారు డిని కోల్పోయి తల్లడిల్లుతున్న ఆ కుటుంబ సభ్యులకు ఆ భగవం తుడు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని ఎం.పి. తన ప్రగాఢ సంతాపంలో పేర్కొన్నారు.



## మేకావారిపాలెంలో విజయోత్సవ వేడుకలు

**ఎమ్మెల్యే బుద్ధప్రసాదుకు ఘనస్వాగతం, సన్మానం**

**చల్లపల్లి, జూన్ 23, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ఘన విజయంతో గ్రామాల్లో సంబరాలు కొనసాగుతున్నాయి. చల్లపల్లి మండలం మేకా వారిపాలెం గ్రామంలో తెలుగుయువత నేతలు గుత్తికొండ వంశీకృష్ణ, కాగిత స్వామేలు, రాజులపాటి సురేష్, మురాల సురేష్, మోర్ల సాంబశివరావు, బీసీ యువకుల పర్యవేక్షణలో సార్వత్రిక ఎన్నికల విజయోత్సవ సంబరాలు ఆదివారం అంబరాన్నంటాయి. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, యువనేత మండలి వెంకట్రామ్ముఖ్య అతిథులుగా రాగా, వారికి మహి ళలు హారతులిచ్చి ర్యాలీగా అపూర్వస్వాగతం పలికారు. భారీ గజమాలలతో సన్మానించగా, బుద్ధప్రసాద్ కేక్ కట్చేశారు. ఈ సందర్భంగా కూటమి శ్రేణులందరికీ భోజనాలు పెట్టి సంతోషాన్ని పంచుకున్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి యార్లగడ్డ శ్రీనివాసరావు, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఎంపీటీసీలు మాలెంపాటి శ్రీనివాసరావు, మేకా బంగారుబాబు, పైడిపాముల స్వప్న, రాజులపాటి అంకమ్మ, టీడీపీ నేతలు గుత్తికొండ కోటేశ్వరరావు, వేమూరి రమేష్బాబు, మేకా వెంకటేశ్వరరావు, నిడమానూరి దిలీప్ కుమార్, మేకా పెద్దబ్బాయ్, లంకతోట మధు, రావెళ్ల ఉదయ్కుమార్, జనసేన నేతలు శోభిల లింగాధరరావు, భోగాధి భాను, బసవపూర్ణయ్య, బొందలపాటి వీరబాబు, పసుపులేటి రవికుమార్, సూదాని నందగోపాల్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రేస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ



**ఇబ్రహీంపట్నం, జూన్23, మేజర్ న్యూస్ :** ఇబ్రహీంపట్నం మండలం, కేతనకొండ గ్రామంలోని గ్రేస్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో బడికి వెళ్లే విద్యా ర్థులకు నోట్ పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ మినిస్ట్రీస్ డైరెక్టర్ పాస్టర్ మొగులూరి ఎలీషా మాట్లాడుతూ సమాజంలో చదువు ఎంతో విలువైనదని, విద్యార్థులందరూ చక్కగా చదువుకోవాలని, మంచి భవిష్యత్తు కొరకు ఆలోచన కలిగి ఉండాలని, ఉన్నత విద్యను అభ్యసించి, మంచి ఉద్యోగం పొంది, సమాజాభివృద్ధికి కృషి చేయాలని, ఉపాధ్యాయులను గౌరవించాలని, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. రానున్న రోజుల్లో గ్రేస్ మినిస్ట్రీస్ ద్వారా ఉచిత కంప్యూటర్ శిక్షణ తరగతులు కూడా నిర్వహిస్తామని తెలియజేశారు. పిల్లల బంగారు భవిష్యత్తు కొరకు ప్రతి తల్లిదండ్రులు పిల్లల్ని బడికి పంపించాలని తల్లిదండ్రులకు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ సుమలత, పెద్దలు అబ్రహం, యోబు, హరీష్, నాగరాజు, ప్రభుదాసు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కలెక్టర్ బాధ్యతల నుంచి ఎస్.డిల్లీరావు రిలీవ్



## జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్‌కు బాధ్యతల అప్పగింత

## విధుల నిర్వహణలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేసిన డిల్లీరావు

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా నూతన కలెక్టర్‌గా జి.సృజనను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయడంతో కలెక్టర్ బాధ్యతలను జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్‌కు అప్పగించి రిలీవ్ అయినట్లు ఎస్.డిల్లీరావు తెలిపారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా కొత్తగా ఏర్పడిన ఎన్టీఆర్ జిల్లాకు తొలి కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించి.. రెండేళ్లకు పైగా జిల్లాకు సేవలందించడంలో సహకరించిన జాయింట్ కలెక్టర్, జిల్లా అధికారులు, ఆర్‌డీవోలు, మునిసిపల్ కమిషనర్లు ఇతర అధికారులు ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు డిల్లీరావు తెలిపారు. విధుల నిర్వహణ పరంగా ఈ రెండేళ్ల కాలం తనకు ఎంతో సంతృప్తి ఇచ్చిందని పేర్కొన్నారు.

**ప్రజా కలెక్టర్‌గా గుర్తింపు తెచ్చుకొని..**

భౌగోళికంగా, సామాజికంగా, ఆర్థికంగా కీలకప్రాంతమైన ఎన్‌టీఆర్ జిల్లాకు తొలి కలెక్టర్‌గా చేరిన దగ్గరి నుంచి డిల్లీరావు తమదైన శైలిలో పనిచేస్తూ అనతి కాలంలోనే ప్రజా కలెక్టర్‌గా గుర్తింపు సాధించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండేవారు. తమ సమస్యను చెప్పుకునేందుకు ఎవరు ఎప్పుడు వచ్చినా చిరునవ్వుతో పలకరించి.. సావధానంగా విని అప్పటి కప్పుడు పరిష్కారానికి సంబంధిత అధికారులకు మార్గనిర్దేశనం చేసేవారు. ఉప రాష్ట్రపతి, ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, న్యాయమూర్తులతో పాటు ఇతర ప్రముఖుల పర్యటనల సందర్భంలో సమర్ధవంతంగా ప్రోటోకాల్, ఆతిథ్యం, అధికారుల సమన్వయం, సమీక్షా సమావేశాల ఏర్పాట్లు.. ఇలా ప్రతి విషయంలోనూ సూక్ష్మ ప్రణాళికతో పని చేసి ఆయా కార్యక్రమాలను విజయవంతంచేసి ప్రముఖుల మన్ననలు పొందారు.

**ఎన్నికల సమర్థ నిర్వహణలోనూ ప్రత్యేక గుర్తింపు**

సాధారణ ఎన్నికల నిర్వహణలో జిల్లా ఎన్నికల అధికారిగా అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో వ్యవహరిస్తూ ఓటర్ల జాబితా రూపకల్పన దగ్గరి నుంచి పోల్డ్ ఈవీఎంలను, ఇతర సామగ్రిని సీల్ వేసి భద్రపరచడం వరకు ప్రతి దశలోనూ సమర్ధవంతంగా పనిచేసి ప్రత్యేక గుర్తింపు పొందారు. విజయవాడలో రెండు విడతల్లో జరిగిన ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా (ఈసీఐ) కీలక సమీక్షా సమావేశాలకు పటిష్ట ఏర్పాట్లు చేసి ఈసీఐ మన్ననలు పొందారు. కొత్తగా ఓటరు నమోదుతో పాటు ఓటింగ్ శాతం పెంచేలా ఓటర్లను జాగృతం చేయడంలో వినూత్నంగా వ్యవహరించి కలెక్టర్ డిల్లీరావు సఫలీకృతులయ్యారు.

# జనరంజకంగా పాలనా అందించాలి



## గన్నవరం శ్రీ భువనేశ్వరీ పీఠంలో వైభవంగా బ్రహ్మయజ్ఞం పూర్ణాహుతి

## అతిత్వరలో బ్రాహ్మణ కార్పొరేషన్ ప్రక్షాళన చేస్తాం

## టీడీపీ నేత టి డి జనార్ధన్

**విజయవాడ, మేజర్ న్యూస్ :** గన్నవరం శ్రీ భువనేశ్వరీ పీఠంలో శ్రీశ్రీశ్రీ కమలానంద భారతీ మహాస్వామీజీ ఆశీస్సులతో, ఆంధ్రప్రదేశ్ పురోహిత బ్రాహ్మణ సమాఖ్య గౌరవ అధ్యక్షుడు యామిజాల నరసింహ మూర్తి సారధ్యంలో వందలాదిమంది పురోహితులు, వేద పండితులు, అర్చకులు, బ్రాహ్మణులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జనరంజక పరిపాలన అందించాలని, విద్య వైద్యం ఉపాధి ప్రజాలందరికీ సునాయాసంగా లభించాలని లక్ష్మీ గణపతి, చండీ, రుద్ర, సుదర్శన హోమాలు అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ఆయురారోగ్యాలతో ఉండాలని సౌర హోమాలు నిర్వహించి పూర్ణాహుతి లో ప్రభుత్వ ప్రతినిధులుగా టి డి జనార్ధన్, అశోకబాబు, బుచ్చిరాంప్రసాద్ పాల్గొని పూర్ణాహుతి నిర్వహించారు. బ్రాహ్మణ పిల్లలకు వివాహం ఆలస్యం కాకుండా త్వరితగతిన జరగాలని కన్యాపాసుపత హోమం కూడా నిర్వహించారు. అనంతరం జరిగిన పురోహిత స్మార్త విద్వత్ మహాసభ పొదిల నారాయణ మూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిధులుగా సత్యవాడ దుర్గాప్రసాద్, రామరాజు, యణమంద్ర సురేష్ తదితరులు పాల్గొనగా సభలో త్రికాండస్రౌతి, వాచస్పతి, వేదనిధి, చతుర్వేది డాక్టర్ బ్రహ్మశ్రీ కపిలవాయి రామశాస్త్రి సోమయాజి వారికి భువన వేద భాస్కర బిరుదమును కమలానంద భారతీస్వామీజీ ప్రదానం చెయ్యగాటీడీపీ నేత టీడీ జనార్ధన్ అందించారు. టీడీ జనార్ధన్ సభనుద్దేశించి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రజాసంక్షేమ కార్యక్రమాలకు కట్టుబడి ఉందని, అతిత్వరలో బ్రాహ్మణ కార్పొరేషన్ ప్రక్షాళన చేస్తామని, తొందరలోనే పౌరహిత్యాన్ని కులవృత్తిగా గుర్తించి పురోహితులకు తగిన గౌరవ మర్యాదలతోపాటుగా సంక్షేమ పథకాలు అందిస్తామని. భువనేశ్వరీ పీఠం వంటి హిందూ ధార్మిక సంస్థలకు తగిన గౌరవ స్తానం కల్పిస్తామని, తిరుమల తిరుపతి దేవస్థానం లో వేద పండితుల కొరకు నిర్వహిస్తున్న వేంకటేశ్వర ఉన్నత వేద అధ్యయన సంస్థ ప్రక్షాళన చేసి వేద విద్యని ప్రోత్సహిస్తామని టీడీపీ నేత టి డి జనార్ధన్ తెలిపారు. వేద స్వస్తి తో వేద పండితులు అందరికీ ఆశీస్సులు అందించారు.





## అమ్మను దర్శించుకున్న స్పీకర్



**ఇంద్రకీలాద్రి, మేజర్ న్యూస్ :** ఆంద్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కుటుంబసభ్యులతో కలిసి అమ్మవారి దర్శనార్థం ఆలయమునకు విచ్చేయగా ఆలయ కార్యనిర్వాహణాధికారి కె ఎస్ రామరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం వీరికి వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ ఈవో అమ్మవారి ప్రసాదములు, శేషవస్త్రము, చిత్రపటం అందజేశారు.

## అమ్మవారిని దర్శించుకున్న సీఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్

**ఇంద్రకీలాద్రి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ సెక్రటరీ నీరబ్ కుమార్ ప్రసాద్ కుటుంబసభ్యులతో కలిసి అమ్మవారి దర్శనార్థం ఆలయమునకు విచ్చేయగా ఆలయ కార్యనిర్వహణాధికారి కె.ఎస్ రామరావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అమ్మవారి దర్శనానంతరము వీరికి ఆలయ వేదపండితులు వేదాశీర్వచనం చేయగా ఆలయ కార్యనిర్వహణాధికారి వారు అమ్మవారి ప్రసాదము, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు.

## ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌ను కలవనున్న నిర్మాతలు

### ఏపీలో కొత్త ప్రభుత్వం...డిప్యూటీ సీఎంగా పవన్ కల్యాణ్... సినీ పరిశ్రమలో నవోత్సాహం

**విజయవాడ, మేజర్ న్యూస్ :** టాలీవుడ్ సినీ నిర్మాతలు రేపు (జూన్ 24) ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కలవనున్నారు. సోమవారం మధ్యాహ్నం విజయవాడలో ఈ భేటీ జరగనుంది. నిర్మాతలు అశ్వనీదత్, ఎస్.రాధాకృష్ణ (చినబాబు), యెర్నేని నవీన్, రవిశంకర్, డీవీవీ దానయ్య, భోగవల్లి ప్రసాద్, విశ్వప్రసాద్, నాగవంశీలతో పాటు తెలుగు ఫిలిం ఛాంబర్ అధ్యక్షుడు దిల్ రాజు, కార్యదర్శి దామోదర్ ప్రసాద్ తదితరులు విజయవాడ క్యాంపు ఆఫీసులో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కలవనున్నారు. చిత్ర పరిశ్రమ సమస్యలను సినీ నిర్మాతలు పవన్ కల్యాణ్‌కు వివరించనున్నారు. సినిమా టికెట్ల ధర పెంపు వెసులుబాటుపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. థియేటర్ల సమస్యలను కూడా నిర్మాతలు పవన్ దృష్టికి తీసుకెళ్లనున్నారు.



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ క్లిక్ అనిపించిన అందమైన ఫోటో ఇది. మంగళగిరిలో నివాసానికి బయలుదేరాలనుకొంటే ట్రాఫిక్ చిక్కులు ఏర్పడ్డాయి. వాహనాన్ని రోడ్డు పక్క నిలిపివేసి సేద తీరిన క్షణంలో సతీమణి శ్రీమతి అనా కొణిదెల, పిల్లలు అకీరా నందన్, ఆద్యలతో తీసుకున్న ఫోటో ఇది.

**విజయవాడ , మేజర్ న్యూస్ :**